ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

శనివారం 07 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 278
Saturday 07 February 2026 | Vol.No 27 Issue No .278
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



నిజామాబాద్,ఫిబ్రవరి6 : నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి మిగతా 2లో..




# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

- మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







హైదరాబాద్,ఫిబ్రవరి6 : హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

- పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్,ఫిబ్రవరి6 : తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ మిగతా 2లో..

# వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

- బడ్జెట్‌పై ఏర్పాటైన కార్యక్రమంలో ప్రహ్లాద్ జోషి



మిగతా 2లో..

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

- పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ
- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 : తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మిగతా 2లో..

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న
- తెలంగా జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి6 : మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల మిగతా 2లో..

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



సంగారెడ్డి,ఫిబ్రవరి6 :కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ మిగతా 2లో..

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

## కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు



హైదరాబాద్,ఫిబ్రవరి6 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మిగతా 2లో..

# పార్టీలో తన వర్గాన్ని దూరం పెట్టారు

- రాజకీయంగా దెబ్బకొట్టేందుకు యత్నాలు
- కాంగ్రెస్ తీరుపై జీవన్ రెడ్డి ఆవేదన



జగిత్యాల,ఫిబ్రవరి6 : జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన మిగతా 2లో..

# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

- ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం
- క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు
- లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు
- ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం
- కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు




కర్నూలు,ఫిబ్రవరి6 : భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు. జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో మిగతా 2లో..

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా బడ్జెట్

హైదరాబాద్,ఫిబ్రవరి6 : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047వరకు వికసిత భారత్ నిర్మాణ లక్ష్యంగా ఉందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.. తాజాగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలోనే భారత్ ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు.. ఏఐ జనరేషన్ నడుస్తున్న పరిస్థితుల్లో కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నామని స్పష్టం చేశారు.. స్వాతంత్య్రం సిద్ధించాక కాంగ్రెస్ సుదీర్ఘ కాలం దేశాన్ని పరిపాలించింది.. ప్రపంచంలోనే భారత్ మూడోవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు.. ఇది భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకుని రూపొందించిన బడ్జెట్ అని.. ఇందులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేశామని చెప్పారు.. కొంత మంది వ్యక్తులు బడ్జెట్ ను విమర్శిస్తున్నారని.. తెలంగాణకు ఏమీ ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.. 5 వేల కిలో మీటర్ల జాతీయ రహదారులు ఇచ్చామని చెప్పారు..పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు నిధులతో పాటు గ్రాంట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.. ఆత్మ నిర్భర భారత్ కింద తెలంగాణలోని 42 రైల్వే స్టేషన్లు ఆధునికీకరించాం.. ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో.. మూడు హైదరాబాద్ కే కేంద్రం ఇచ్చింది.. కొన్ని పార్టీల నాయకులు తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. తెలంగాణ ప్రజల పట్ల మోడీకి ప్రేమ ఉంది.. మోడీపైన తెలంగాణ ప్రజలకు ప్రేమ ఉంది.. వీబీ జీ రామ్ జీ వల్ల ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేశారని తప్పుడు ప్రచారం చేశారు.. వీబీ జీ రామ్ జీకి బ్జడెట్లో గతం కంటే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## పార్టీలో తన వర్గాన్ని దూరం పెట్టారు

మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరఫున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి. ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

## నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసిఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు

హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ÷–రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఎఎ÷ు మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ÷÷–లఓల్గ÷వర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మందమల్లమ్మ జంక్షన్ వద్ద ÷÷–లఓల్గ÷వర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమిని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷–లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు.మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నాయని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించారని వివరించారు. రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు – నగరి ప్రాజెక్టులు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించామన్నారు.కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని అభివర్ణించారు. నగదు కోసం.. కమిషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్లు కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు.

బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపించుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు. రాజకీయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తాట తీస్తానని వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు హెచ్చరించారు. 1995లో ఉమ్మడి ఏపీ సీఎంగా తాను ఉన్నానని.. కాబట్టే ఇప్పుడు హైదరాబాద్ ,సైబరాబాద్ నగరాలు ఉన్నాయని తెలిపారు. తాను చిత్రగుప్తుడిలా అన్ని రాసుకుంటూ ఉంటానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, టిజి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. ద

మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

**- కనీస వేతనాల అమలుకు డిమాండ్**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷–లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷–లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎ÷–టో 10 నిమిషాల హామీని తొలగించాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్–జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

# సంపాదకీయం

## బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్ల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు.

# గుప్త నిధుల పేరుతో మోసాల గుట్టురట్టు చేసిన పోలీసులు

**నకిలీ బాబా అతని గ్యాంగ్ మొత్తం 7 గురు సభ్యుల అరెస్ట్.**
**బాబా మరియు అతని గ్యాంగ్ పై ఇప్పటివరకు జిల్లాలో 12 కేసులు నమోదు.**
**ఇప్పటివరకు జిల్లాలో 26 మంది వద్ద నుండి రూ 1 కోటి పైగా వసూలు చేసిన దుండగులు.**
**నిందితుల వద్ద నుండి ఒక కారు, ఒక బైకు ఏడు మొబైల్ ఫోన్స్, నకిలీ బంగారు నాణేలు, కుండలు పూజకు ఉపయోగించిన బట్టలు స్వాధీనం**
**గుప్తనిధుల పేరు పై గుడ్డిగా డబ్బులు ఇచ్చి మోసపోయిన బాధితులు.**
**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**




( నిందితుల వివరాలు
ఏ1. దర్శనాల రాజ్‌కుమార్ ఏ దర్శనాల రాజు, తండ్రి: అశోక్, వయస్సు: 23 సం., నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
ఏ2. అర్ధంగి మహేందర్, తండ్రి: చిన్న భూమన్న, వయస్సు: 35 సం., నివాసం: ఘోట్కూరి గ్రామం, తాంసి మండలం, ఆదిలాబాద్ జిల్లా.
ఏ3. బలేవర్ నవీన్, తండ్రి: మధుకర్, వయస్సు: 24 సం., నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
ఏ4. రింగన్ కిరణ్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
ఏ5. ఏటి శ్యామ్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా.
ఏ6. కదిరి అఖిల్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా. ఏ7. ధోనిపెల్లి అరుణ్ కుమార్, నివాసం: పిప్పల్కోటి గ్రామం, భీమ్పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా) వివరాలలోకి వెళితే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడిస్తూ, ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిప్పలకోటి గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు దర్శనల రాజ్ కుమార్ అను వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం తనకు దేవర వస్తుందని, తనకు మంత్ర శక్తి ఉందని చుట్టూ పక్కల గ్రామాల వారిని నమ్మించినాడు. ప్రజలు అతనిని నమ్మి అతని వద్ద వచ్చి తమ బాదలను, కష్ట సుఖలను చెప్పేవారు, వారికి తన మంత్ర శక్తి ద్వారా కష్టాలను దూరం చేస్తానని నమ్మించడం తో చాలామంది పరిచయం అయ్యారు. అదే క్రమంలో కొంతమందితో అతను, నేను మంత్ర శక్తి ద్వారా బంగారం తవ్విస్తాను, అని నమ్మించి వారినుండి ఇష్టం వచ్చినట్టు డబ్బులు తీసుకొని అతని బావ మహేందర్ మరియు మిత్రులు నవీన్, అరుణ్, శ్యామ్, అఖిల్ మరియు కిరణ్ లతో కలిసి పథకం ప్రకారం గుప్త నిధులు ఉన్నాయంటూ చెప్పిన వారి ఇంటికి వెళ్ళి అతని మిత్రుల సాయంతో గుంతను తవ్వించి అందులో నుండి తనతో ముందుగా తీసుకొచ్చిన కుండలో మట్టి మరియు ఆన్లైన్ ఫ్లిప్కార్ట్ కార్డ్ ద్వారా ఆర్డర్ చేసిన నకిలీ నాణేలు కుండలో పెట్టి, ఆ కుండను తవ్వకం లో వెళ్ళినట్టు సృష్టించి దూరం నుండి నకిలీ నాణేలు చూపెట్టి, నమ్మించి తర్వాత ఒక ఎర్రని బట్టతో అట్టి కుండను చుట్టి దానికి 41 రోజులు దాన్ని ముట్టకుండా, పూజలు చేయాలని తర్వాతా అతను వచ్చి తీసిస్తానీ చెప్పి నమ్మించి డబ్బులు తీస్కొని పారిపోయేవాడు. ముందే పూజ చేసిన బిందెతీస్తే తీసిన వారు చనిపోతారని భయపెట్టి వెళ్తారు ఆ విదంగా నేరస్థుడు దర్శనల రాజు తన మిత్రులైన నవీన్, అరుణ్, శ్యామ్ అఖిల్ మరియు కిరణ్ మరియు బావ మహేందర్ లతో కలిసి మొత్తం 26 మంది వద్ద నుండి రూ. 1,03,80,000 (ఒక కోటి మూడు లక్షల ఎనభై వేలు ) తీసుకొని మోసాగించినడాని ఇప్పుడు వరకు చేసిన దర్యాప్తులో తేలింది. ఇప్పటికీ వీరిపై జిల్లాలోని బీంపూర్ పోలీస్ స్టేషన్ నందు 6, మావల పోలీస్ స్టేషన్లో ఒకటి,నేరడిగొండ పోలీస్ స్టేషన్లో ఒకటి, బోథ్ పోలీస్ స్టేషన్ నందు రెండు, రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఒకటి, జైనథ్ పోలీస్ స్టేషన్ నందు ఒకటి, మొత్తం 12 కేసులు నమోదు అయ్యాయి ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని వీరి ద్వారా మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. డబ్బులు ఊరికే రావని ఇలాంటి నకిలీ బాబాలను నమ్మి ప్రజలు డబ్బులను వేచించకూడదని సూచించారు.నిందితుల వద్ద నుండి ఒక షిఫ్ట్ డిజైర్ కారు, ఒక బైకు, 7 మొబైల్ ఫోన్లను, గుప్త నిధుల పేరుతో మోసం చేసిన నకిలీ బంగారు నాణాలు కుండలు పలు బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన జైనథ్ సిఐ, బీంపూర్ ఎస్సై మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు జి శ్రావణ్, ఎస్సై విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మోసపోయిన బాధితుల వివరాలు (పేర్లు మొత్తం): 1. మద్దెల దయాకర్, బుద్ధికొండ గ్రామం (నెర్డిగొండ మండలం) రూ. 6,00,000/–2. ముక్కెర తేజ, తాంసి (కే) భీంపూర్ మండలం రూ. 4,00,000/–
3. మస్కరి అనిల్, పిప్పల్కోటి రూ. 5,00,000/–
4. కరే పవన్ కళ్యాణ్, నిపాణి రూ. 4,50,000/–
5. కదిరి రమాకాంత్, పిప్పల్కోటి గ్రామం రూ. 5,00,000/–
6. కదిరి నవీన్, పిప్పల్కోటి గ్రామం రూ. 4,00,000/–
7. గాలిపల్లి నర్సింగ్, మావల రూ. 5,00,000/–
8. సంగెపు వెంకటరమణ, బుద్ధికొండ గ్రామం (నెర్డిగొండ మండలం) ▪ రూ. 6,00,000/–
9. నల్ల అరుణ్ కుమార్, కౌట (బి) బోథ్ మండలం ▪ రూ. 3,00,000/ –10. ఉదయ్ కుమార్ జొన్నాల, కౌట (బి) బోథ్ ▪ రూ. 6,50,000/–
11. కార్తిక్ ఇప్ప, భీమ్సారి గ్రామం (ఆదిలాబాద్ రూరల్) ▪ రూ. 6,00,000/–
12. గుమ్మడి గణేష్, మెడిగూడ గ్రామం (జైనాథ్) ▪ రూ. 4,00,000/–
13. గోదాల లక్ష్మి, పిప్పల్కోటి ▪ రూ. 4,00,000/–
14. గసుగంటి అమ్మి, పిప్పల్కోటి ▪ రూ. 3,00,000/–
15. దోనిపెల్లి దేవన్న, పిప్పల్కోటి ▪ రూ. 3,00,000/–
16. శ్రీకాంత్, వడ్డాడి ▪ రూ. 6,00,000/–
17. రాజయ్య, నిర్మల్ ▪ రూ. 5,20,000/–
18. పెడింటి అశోక్, అంతర్గావ్ ▪ రూ. 3,00,000/–
19. రొడ్డ సతీష్, శాంతినగర్ ఆదిలాబాద్ ▪ రూ. 2,00,000/–
20. ప్రవీణ్, జైనాథ్ ▪ రూ. 6,00,000/–
21. అశన్న, భరంపూర్ ▪ రూ. 1,00,000/–
22. రమేష్, కప్పర్ల ▪ రూ. 1,60,000/–
23. అశన్న, కొక్నూర్ ▪ రూ. 1,00,000/–
24. తరుణ్, లకర్వాడ ▪ రూ. 3,00,000/–
25. కృష్ణ, ఆదిలాబాద్ ▪ రూ. 1,00,000/–
26. చింటూ, జమ్డాపూర్ ▪ రూ. 5,00,000/–
మొత్తం మోసపోయిన డబ్బు: రూ. 1,03,80,000/– (ఒక కోటి మూడు లక్షల ఎనభై వేల రూపాయలు)

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కే. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే హరిత అన్నారు . శుక్రవారం జిల్లా కేంద్రములోని జనకాపూర్ లో గల మండల సమైఖ్య భవనంలో గ్రామీణాబివృద్ధి సంస్థ ఆద్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ హరిత సందర్శించారు. శిక్షణ కేంద్రంలో సౌకర్యాలపై గ్రామీణాభివృద్ధి సంస్త ప్రాజెక్ట్ డైరెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రం ద్వారా జిల్లాలోని ఆసిఫాబాద్, జైనూర్, సిర్పూర్, కాగజ్నఘర్ , వాంకిడి ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిదిలోని అంగన్వాడి కేంద్రాలకు వచ్చె పిల్లలకు 24765 జతల ఏకారూప దుస్తులు కుట్టి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . విద్యార్తులకు నాణ్యత కూడిన జతలను నిర్ణిత గడువులోగా అందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఏకరూప దుస్తులను కుట్టి ఆర్దికంగా బలోపేతం కావాలన్నారు.ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో గ్రామీణాబివ్రుద్ధి శాఖా అధికారి దత్తారావు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ పరిస్థితులు చూస్తే హృదయం దహించిపోతుంది

### -- కార్పోరేటర్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 డివిజన్ ఆంధ్ర 11వ కార్పొరేషన్ డివిజన్లోని పరిస్థితులను చూస్తే హృదయం దహించిపోతుందని కార్పొరేటర్ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి వాపోయారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా పోచమ్మ కాలనీలో ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్లో మాట్లాడారు . నాపై ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ప్రచారం చేసి నన్ను ఓడించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానికుడు కాదని బయటి వ్యక్తి అని చేసే ప్రచారాన్ని ఆయన కొట్టి పారేశారు. బండమీదిపల్లి లో తన తండ్రి ఉంటూ పోలీస్ ఉద్యోగం చేశారని ఇక్కడే ఇంటి నిర్మాణం చేశారని ఆరవ తరగతి వరకు బండమీదిపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యను అభ్యసించానని తెలిపారు. బండమీదిపల్లిలో తన తండ్రి నిర్మించిన ఇంటిని పుణః నిర్మాణం చేపట్టి ఓటర్లు అందరికీ అందుబాటులో ఉండి అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డి సహకారంతో డివిజన్లో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించి డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. తనపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఎవరు నమ్మరు వద్దని కోరారు. గతంలో తన తల్లి నారాయణమ్మ హనువాడ మండలం జెడ్పిటిసి సభ్యురాలుగా పనిచేసింది అన్నారు. తనకు సంపద పై ఆశ లేదని ప్రజాసేవ చేసేందుకే అధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్గౌడ్ పదేళ్లు అధికారంలో ఉండి ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి అభివృద్ధికి దూరం చేశారని ఆగ్రాహం వ్యక్తం చేశారు. ట్యాంక్ బండు పనులల్లో వచ్చే కమిషన్లు రాక ఆయన కన్నీళ్లు కార్చారు గానీ బండమీదిపల్లిలో ప్రజలు ఇబ్బంది పడుతున్నది చూసి ఎందుకు బాధపడలేదని ప్రశ్నించారు. 14వ డివిజన్లోని ప్రజల పరిస్థితులను చూస్తే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు కన్నీళ్లు రాలేదా అని నిలదీశారు. ఇక్కడి ప్రజలు ఇల్లు లేక పూరి గుడిసెల్లో ఉంటూ అనేక రకాలుగా అవస్థలు పడుతూ విష కీటకాల బారిన పడతమేమోనని భయంతో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని మరిచి కేవలం ట్యాంక్ బండ్ చూస్తేనే ఏడుపు వచ్చిందా అని ఎదురు దాడి చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని పోచమ్మ కాలనీ, బండమీదిపల్లి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# విజన్ ఆంధ్ర కు స్పందన - వందనం

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందించిన ఎస్సారెస్పీ ఈఈ




మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 06 ( విజన్ ఆంధ్ర ) : "ఆదమరిస్తే అంతే సంగతి – శిథిలావస్థలో రక్షణ దిమ్మెల పరిస్థితి..!!" "ప్రమాదంలో ప్రయాణం – పట్టించుకోని అధికారుల వైనం..??" మెట్ పల్లి వెల్లుళ్ళ రహదారిలో కాకతీయ కెనాల్ వంతెనకు ఒకవైపు రక్షణ దిమ్మెలు పూర్తిగా శిథిలావస్థకు గురికావడంతో అటువైపు ప్రయాణిస్తున్న వాహనదారులకు సంభవించే ప్రమాదకరమైన ఇబ్బందుల సమస్యను "విజన్ ఆంధ్ర" దినపత్రికలో ప్రచురించిన నేపథ్యంలో కథనానికి స్పందించిన మెట్ పల్లి ఎస్సారెస్పీ ఈఈ అంపటి సురేష్ "విజన్ ఆంధ్ర" డివిజన్ రిపోర్టర్ కు వివరణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ ఈఈ అంపటి సురేష్ మాట్లాడారు. డీవై ఈఈ గుడిపల్లి మురళి కృష్ణ, ఏఈఈ సాజిత్, ఏఈ కవిత, సిబ్బందితో కలసి వెల్లుళ్ళ కాకతీయ కెనాల్ ను సందర్శించి, పరిశీలించినట్లు తెలిపారు. ఈ వంతెన యొక్క రక్షణ గోడల నిర్మాణానికి గతంలో టెండర్ పట్టుకున్న కాంట్రాక్టర్ అనారోగ్యం దృష్ట్యా, పనులు చేయకపోవడంతో ఆలస్యమైందన్నారు. కాగా అట్టి కాంట్రాక్టర్ ను తొలగించి, వెల్లుళ్ళ కాకతీయ కెనాల్ రక్షణ గోడల నిర్మాణానికి నూతన టెండర్ కు ప్రతిపాదనలు పంపించి, ఆ పనులు తొందర్లోనే పూర్తిచేస్తామన్నారు. ఈ వంతెన వైపు ప్రయాణిస్తున్న వాహనదారుల ఇబ్బందుల సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపడతామని ఎస్సారెస్పీ ఈఈ అంపటి సురేష్ పేర్కొన్నారు

## ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి :జిల్లా కలెక్టర్ సత్యశారద

వరంగల్ జిల్లా/నర్సంపేట:ఫిబ్రవరి06(విజన్ ఆంధ్ర);–నర్సంపేట జెడ్పి సెకండరీ స్కూల్ లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.శిక్షణ అనంతరం నర్సంపేట మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం శ్రీ జెడ్పి సెకండరీ స్కూల్ పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ పాలనతోనే మహబూబ్‌నగర్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా దివిటిపల్లి, వీరన్న పేట ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నగర అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు దివిటి పల్లిలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాషెద్ ఖాన్, అనుప ఆంజనేయులు, మురళి, ఇదిరీస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతా



కల్లూరు ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర): కౌన్సిలర్ గా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించడానికి తన స్నేహితుడు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గా పోటీ చేస్తున్నట్లు దోసపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దల సహకారంతో రాజకీయంగా ప్రజల ముందుకు వస్తున్నానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయనంద్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో 18వ వార్డును కల్లూరు మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దే బాధ్యతనాదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఓటరు ఉండడంటే అతిశయోక్తి కాదు అనే తరహాలో ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పిస్తానని కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కౌన్సిలర్ అభ్యర్థిగా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్అమీద్అధికారులనుఆశించారు. శుక్రవారం కలెక్టరేట్లో క్రీడలు మరియు యువజనసర్వీసులశాఖఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో జిల్లా స్థాయి సీఎం కప్పు క్రీడల నిర్వహణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12, 13, 14 తేదీలలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి సీఎం క్రీడా పోటీల నిర్వహించడంజరుగుతుందని ఈ క్రీడలలో డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన దాదాపు 7 వేలకు పైగా క్రీడాకారులు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్బాల్, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, యోగా, క్యారం, చెస్, కరాటే, బేస్బాల్, బాక్సింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, హాకీ తదితర 25 క్రీడాంశాలలో పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శనకనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు పంపించడంజరుగుతుందని అన్నారు. జిల్లాస్థాయి పోటీల నిర్వహణకు వివిధ శాఖలకు విధులను అప్పజెప్పడం జరిగిందని వాటిని సక్రమంగా నిర్వహించి క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్రీడలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా 3 రోజుల పాటు క్రీడలు జరగనున్నందున క్రీడలు నిర్వహించే ప్రదేశంలో పారిశుధ్య కార్యక్రమాలు, గ్రౌండ్ ప్రిపరేషన్, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, క్రీడాకారులకు భోజనం మరియు వసతి, మెడికల్ క్యాంపు, ఏర్పాటు చేయాలని. పోటీలు నిర్వహించేందుకు ఫిజికల్ డైరెక్టరు మరియు ఇతర సిబ్బందినినియమించాలని అన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్, ఎస్సి డిఓ హమీద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ సీఈవో, డివిజనల్ పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయాన్నిసందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)వర్గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదార్థాలు అన్నం,గుడ్డు, శామగడ్డ కూర, పాలకూర పప్పు, రసం, నెయ్యి లను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ ఆహారం సరిపోయే విధంగ రుచికరంగా వండాలని, పిల్లలకు మరల అన్నం కూరలు వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని వంటసిబ్బందినిఆదేశించారు. విద్యార్థులతోఆప్యాయంగా పలకరించారు. ఆహారం బాగా నమిలి తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఒక్క మెతుకు కూడా పడేయకూడదని, ఆహారం సరిపోయేంత తింటేనే శారీరకంగా దృఢంగా ఉంటారని రోజు చదువుతో పాటు ఆటలు సైతం ఆడాలని విద్యార్థులకు తెలిపారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సరుకులు ఇవ్వగానే రాయాలని ఒకే సారి రాస్తాను అని నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పిల్లలకు భోజనం, వసతి, చదువు విషయం లో రాజీ పడవద్దని మంచి క్రమశిక్షణ తో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియుఉపాధ్యాయులను ఆదేశించారు

## రాజకీయాలు కాదు ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం

**- నాచారం రైతు బజార్ బోర్ మరమ్మతులు సొంత ఖర్చులతో చేయించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్**



ఉప్పల్, ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర):నాచారం రైతు బజార్లోని బోర్వెల్ కొద్ది రోజుల క్రితం పాడవడంతో నీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది. ఈ కారణంగా మార్కెట్లోని కూరగాయల వ్యాపారస్తులు, మార్కెట్ వాసులు, అలాగే సమీపంలోని బస్తీ దవాఖానకు వచ్చే ప్రజలు, డాక్టర్లు మరియు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఎక్కడా జిహెచ్ఎంసి ద్వారా బోర్వెల్ రిపేర్లు లేదా మెయింటెనెన్స్ పనులు జరగడం లేదని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలను పక్కనపెట్టి తాను సొంత ఖర్చులతోనే బోర్ రిపేర్ చేయిస్తానని హామీ ఇచ్చి వెంటనే పనులు పూర్తి చేయించానని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం కావడంతో రైతు బజార్లోని వ్యాపారస్తులు ఈరోజు కార్పొరేటర్ను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణ స్పందనతో పరిష్కారం చూపిన కార్పొరేటర్ చర్యను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కిట్టు, మూర్తి, దయానంద్, కిషోర్, రమేష్, వేణు, తరుణ్, నిర్మల, రాము, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలి,

**స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత, పారదర్శక ఎన్నికలే లక్ష్యం, నాగర్కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 06మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న నైస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసే ప్రతి టేబుల్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి అభ్యర్థికి ఒక ఏజెంట్ చొప్పున ఐడి కార్డులు జారీ చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ల వద్దతో పాటు కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పదో తేదీన జరగనున్న పోలింగ్కు అవసరమైన సామాగ్రి పంపిణీని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో బ్యాలెట్ పత్రాలు, ఎన్నికల సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ల తనిఖీ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాలెట్ పేపర్ల తనిఖీని కలెక్టర్ పరిశీలించి, బ్యాలెట్ పేపర్లలోని వివరాలు ఫారం--7లో ఉన్న విధంగానే ఉన్నాయో లేదో ఖచ్చితంగా నిర్ధారించుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పులు, సందేహాలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. అభ్యర్థులందరికీ కౌంటింగ్ నోటీసులు తప్పనిసరిగా జారీ చేసి, ప్రతి ఒక్కరికీ సమాచారం అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎన్.హెచ్ 167 కే భూసేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష,

### జాతీయ రహదారి భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ జిల్లాలో 167 కే జాతీయ రహదారి అవసరమైన చివరి దశలో ఉన్న కొల్లాపూర్, నాగర్ కర్నూల్ పరిధిలో ఉన్న భూ సేకరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పురోగతిని, పరిహార చెల్లింపులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ, జాతీయ రహదారి శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జాతీయ రహదారి అధికారులు, రెవిన్యూ శాఖల అధికారులతో భూ సేకరణ, నిర్మాణ పురోగతి పనులపై కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న చివరి దశ భూసేకరణలో జాప్యం చేయకుండా మానవీయ కోణంలో రైతులకు లాభాలు వివరించి, త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు, ప్రాంతాల వారిలో అవసరమైన భూసేకరణలో సమస్యల వివరాలను కలెక్టర్ ఆర్డీవోలను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణ పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవో లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ జాతీయ రహదారి నిర్మాణ పనుల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులతో మాట్లాడి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశీ ఇటికాల భూసేకరణ నోటిఫికేషన్లు, పరిహారం, అవార్డుల ఖరారు వంటివి అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి త్వరితగతిన న్యాయం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాతీ రహదారి భూ సేకరణ అధికారి సత్యనారాయణ, డిఈ రమేష్ బాబు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి ఆర్డీవోలు, సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బయో మెడికల్ వేస్టేజ్ అత్యంత ప్రమాదకరం

**జిల్లా అదనపు వైద్య అధికారి ఆర్ ఎం పి లు పరిమిత దాటి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. భద్రాద్రి జిల్లా అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా సైదులు.**



జూలూరుపాడు ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఆర్ఎంపీలకు బయో మెడికల్ వేస్టేజ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 6 శుక్రవారం రోజు జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గుండెపుడి గ్రామ పంచాయతీ లో ఉన్నటువంటి ప్రాథమిక ఉప కేంద్రం లో డ్రై డే యాక్టివిటీస్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డి ఎం హెచ్ ఓ డా. సైదులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో ఉన్న ఆర్.ఎం.పి, పి ఎం పి లకు బయో మెడికల్ వేస్టేజ్ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. గ్రామాలలో వైద్యం చేస్తూ ఆర్ఎంపీలు డ్రెస్సింగ్ చేసే క్రమంలో ఉపయోగించిన దూది కట్టు గుడ్డలు గ్లౌజులు మరియు ప్రథమ చికిత్సలో భాగంగా ఉపయోగించిన సూదులు సిరంజీలు సూది మందు బుడ్లు వంటివి పంచాయతీ కార్మికుల ద్వారా ఆరు బయట డంపింగ్ యార్డు ల లో పడవేయటం మూలంగా మల్టిపుల్ వైరస్ లు డెవలప్ అయి కొంత సమయం తర్వాత శక్తివంతమైన వైరస్ లు పుట్టుకొచ్చి మన తోపాటు మన చుట్టూ ఉన్న సమాజానికి హాని చేకూరుతుంది అని తెలియజేశారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని సూచించడం జరిగింది. వైద్య అనుభవం లేని హై డోస్ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్ ఇవ్వకూడదు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు ఫ్లూయిడ్స్ పెట్టడం గాని క్లినిక్ లో ఇన్ పేషెంట్ లను ఉంచి వైద్య చికిత్స నిర్వహించడం కానీ చేయరాదు ,ప్రథమ చికిత్స మాత్రమే చేసి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం ద్వారా రోగులకు మేలు చేకూరుతుంది అని సూచించారు. పరిమితి దాటి వైద్యం చేస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటాము. పేరుకు ముందు డాక్టరు అనే పదం వాడకూడదు. అలా చేయడం ద్వారా కొన్ని సంవత్సరాలు చదివి డిగ్రీలు పొందిన క్వాలిఫై వైద్యుల మనోభావాలు దెబ్బతింటున్నాయి, అని సూచించారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎడిషనల్ డి ఎం హెచ్ ఓ డా. సైదులు జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి. డా. వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డా.తేజశ్రీ ,హెల్త్ సూపర్వైజర్, రత్నకుమార్ , హెల్త్ అసిస్టెంట్ కృష్ణ , అశోకు ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో చేర్వాపూర్ 6 వ వార్డులో దూసుకుపోతున్న హస్తం



సిద్దిపేటజిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర )జనవరి 6దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బల్లపర్చిన 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి పిట్ల రజిత స్వామి గారికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారఅదేవిధంగా ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి శ్రీమతి పిట్ల రజిత స్వామి గారికి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పైన వేసి వేయించి గెలిపిస్తారని మీ ఇంటి ఆడబిడ్డగా అన్నలకు చెల్లెలిగా తల్లులకు బిడ్డగా మీ గడపకు వచ్చిన 6వ వార్డు ఓటర్లు అందరూ అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో చేర్వపూర్ 6వ వార్డు ఇంచార్జి తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), శ్రీ కూడవేల్లి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి, అల్వాల గ్రామం మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, యాదవ రెడ్డి, గోరంట్ల రాంరెడ్డి రెడ్డి, రంజిత్ రెడ్డి,స్వామి యాదగిరి రెడ్డి, యాదయ్య,నారాయణరెడ్డి, కర్మల యాదయ్య, గుల్ల నర్సింలు, సత్యం,లోకని శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర అంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**



ఉప్పల్, ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర):ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను హరిహర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర అంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రమా కిషోర్ ని, అలాగే కమిటీ సభ్యులను ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు మాట్లాడుతూ, ఉప్పల్ సర్కిల్ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ప్రజలకు తెలియజేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలను ఎత్తి చూపడం ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే బాధ్యతను పాత్రికేయులు సమర్థంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అలాగే, చిల్కానగర్ శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో కూడా పాత్రికేయ సోదరులు తమ సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు జెల్లీ మోహన్, గోనె అంజయ్య, గోపాల్ రెడ్డి, కావాలి నర్సింహం, మాస శేఖర్, పైడిపాల గౌరయ్య, దండు అంజయ్య, పోలోజు శ్రీనివాస్ చారి, రుద్రరపు శంకర్, మాడుగుల శ్రీనివాస్ యాదవ్, కాసుల రామకృష్ణ, మల్లేష్ ముదిరాజ్, నాని ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జిల్లా కేంద్రంలో కంది శ్రీనివాస రెడ్డి ప్రచారం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 , (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తుమ్మ ధనలక్ష్మి విశాల్ తరుపున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -06( విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లాను క్రీడారంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, వివిధ రకాల క్రీడ వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో 50 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ట్రాక్ లెవెల్ ఫెన్సింగ్, బాండింగ్, లైన్ మార్కింగ్, ఐఎస్ఓ నిబంధనల ప్రకారం పనులు, వర్షపునీరు నిల్వ ఉండకుండా వన్ సైడ్ కార్బోచాంబర్స్, సరిపడా వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనం పెంచేందుకు విస్తరించి పెరిగే పోగాడ మొక్కలను నాటాలని, స్టేడియం చెక్కు చెదరకుండా నిర్మాణ పనులు ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునిక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, జిల్లాను క్రీడా హబ్గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తైతే జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. స్టేడియంలో అందుబాటులో ఉన్న టేబుల్ టెన్నిస్ హాల్, రన్నింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమని పేర్కొంటూ, సింథటిక్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించి దీర్ఘకాలం క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఖమ్మం యువత క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జిల్లా నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నమని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మునిసిపల్ ఉద్యానవన అధికారిణి రాధిక, క్రీడాకారులు, కోచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధి వైకుంఠధారణగా రూపాంతరం

### 58 లక్షలతో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్



ఉప్పల్ , ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర):నాచారం డివిజన్ పరిధిలోని రెడ్డి సంఘానికి చెందిన రెడ్డి స్మశాన వాటికను వైకుంఠధారణగా అభివృద్ధి చేయడంలో భాగంగా ?58 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ రెడ్డి సంఘం నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, స్మశాన వాటిక అభివృద్ధికి ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని రెడ్డి సంఘ నాయకులను కోరారు. అదేవిధంగా, అదనపు నిధులు అవసరమైతే తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉమామహేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, అలాగే రమణారెడ్డి, శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీ గోల్డ్ అవార్డు అందుకున్న కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ



హైదరాబాద్, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ(కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్–కెఎల్ ఇఎఫ్) గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగంలో అకడమిక్ రంగంలో ప్రతిభకు గాను ప్రతిష్ఠాత్మక ఐసీసీ గోల్డ్ అవార్డును అందుకుందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రి, కోనేరు లక్ష్మణ్ హవిష్ తెలిపారు. ఈ అవార్డును భారతీయ వాణిజ్య మండలి(ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్–ఐసీసీ) కేంద్ర నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ(ఎంఎన్ఆర్ఈ), డెలాయిట్ సహకారంతో నిర్వహించిన 6వ గ్రీన్ ఊర్జా, ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ గౌరవ పురస్కారం న్యూఢిల్లీలో నిర్వహించిన 14వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ 'డాన్ ఆఫ్ ఎ న్యూ ఎరా' సందర్భంగా ప్రదానం చేయబడిందని అన్నారు. కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ తరఫున రిజిస్ట్రార్ డా.కె.సుబ్బారావు ఈ అవార్డును స్వీకరించారని తెలిపారు. ఇది యూనివర్సిటీ స్థిరమైన అభివృద్ధి, స్వచ్ఛ శక్తి నాయకత్వ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని అన్నారు. ఈ అకడమిక్ బలం, డిఎస్టీ, ఏఐసీటీఈ, యూజీసీ, ఎస్ఈఆర్ బి, ఇస్రో, ఐసీఎస్ఎస్ఆర్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థల మద్దతుతో నడుస్తున్న బాహ్య నిధులతో కూడిన పరిశోధన ప్రాజెక్టుల ద్వారా మరింత బలపడిందని అన్నారు.

## కాకర్ల పాఠశాల లో తిది బోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### హెడ్ మాస్టర్ సంజీవరావు





జూలూరుపాడ ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో కాకర్ల గ్రామంలో ఫిబ్రవరి 6 శుక్రవారం రోజు కాకర్ల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తిధి భోజన కార్యక్రమం పాఠశాల హెచ్ యం సంజీవ్ రావు ఆధ్వర్యంలో మిర్యాల రమేష్ సహకారం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తిధి భోజనాల దాతలు కే వీ వెంకటేశ్వర రావు, కుమారుడు వెంకట శ్రీరామ హరిన్ పెళ్లి రోజు సందర్భంగా,వాసినేని శ్రీనివాస్ రావు తండ్రి పిచ్చయ్య జ్ఞాపకార్థం, చారుగుండ్ల లక్ష్మి భర్త చారుగుండ్ల జగన్నాదం జ్ఞాపకార్థం గా తిధి భోజనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం సంజీవ రావు , ఉపాధ్యాయులు. శ్రీనివాస్ రావు,పెంటి శ్రీనివాస్ రావు, శంకర్,సంపత్,మాధవి, రాణి, మాధురి, ఆఫీస్ సిబ్బంది కరుణాకర్ మరియు విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలోని మధ్యాహ్న భోజన ప్రక్రియలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 06 ఫిబ్రవరిసిద్దిపేట జిల్లా కేంద్రంలో గలవర్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అన్నం, గుడ్డు, పప్పు చారు లను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం ఇంకో కూర చెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకో కూర వండకుండా పప్పు చారుతో పెట్టడం కాకుండా 336 మంది విద్యార్థుల హాజరుకు 233 విద్యార్థుల కు మాత్రమే గుడ్లు పెట్టారని ఉపాధ్యాయులుగా ఎందుకుఅనిమండిపడ్డారు. రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు, గుడ్లు, కూరగాయలుచేసేటప్పుడు పర్యవేక్షణ చేసి అందరికీ కడుపునిండా అందేలా చూడాలని వంట సిబ్బందితో కలిసి ఒకే కూరతో చేస్తూ, కొంత మందికే భోజనం పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మెనూ పాటించకుండా అందరికీ సరిపోయేంత పెట్టలేదని ప్రిన్సిపల్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.పాఠశాల పరిసరాలుకలియతిరిగారు.వరండాలో శుభ్రం చేయందుకు గాను సిబ్బంది పైన మండి పడ్డారు. చదువు, మధ్యాహ్న భోజనం విషయం లో ఎక్కడ కూడా లోటు లేకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను నుండి కింది స్థాయి సిబ్బంది వరకు విధుల్లో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మిర్చిరైతులకు మంచి రోజులు

## వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

వరంగల్,ఫిబ్రవరి6: మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది

# కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) మాయమాటలు, మోసపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఖమ్మం మాజీ ఎంపీ, మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి లతో కలిసి వైరా 5వ వార్డు బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, 6వ వార్డు సీపీఎం అభ్యర్థి మాదినేని రజిని, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మాదినేని సునీత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ.6000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెళ్లికి 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని, దానికి తులం బంగారం కలిపి ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీరు, సాగునీరు, విద్యుత్ కోతలు లాంటి సమస్యలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని టీడీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనేక చోట్ల టీడీపీ శ్రేణులు తమతో కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# ఐఐటీ బాంబే మాజీ అధికారిణికి సైబర్ సెగ: రూ. 4.62 కోట్లు దోచేసిన కేటుగాళ్లు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర)సీబీఐ అధికారి పేరిట వీడియో కాల్‌తో బెదిరింపురిటైర్మెంట్ డబ్బులు, ఎఫ్‌డీలన్నీ బదిలీముంబై పోలీసుల చేతికి ఇద్దరు నిందితులుదేశంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' ముఠా మరో ఘోరానికి ఒడిగట్టింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బాంబేలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయిన 74 ఏళ్ల వృద్ధురాలిని బెదిరించి, ఏకంగా రూ. 4.62 కోట్లు కాజేశారు. ఈ భారీ స్కామ్‌లో సహకరించిన నరేంద్ర సిన్హా, గుంజన్ దేవ్‌కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను ముంబై సైబర్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు.బాధితురాలికి తొలుత టెలికాం శాఖ అధికారిగా ఒకరు కాల్ చేశారు. ఆ తర్వాత ఐపీఎస్ అధికారిగా నటించిన మరో వ్యక్తి వీడియో కాల్‌లో ప్రత్యక్షమై.. ఆమె ఆధార్ కార్డు మనీలాండరింగ్‌కు వాడారని, సుమారు రూ. 6 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని భయపెట్టారు. సీబీఐ కేసు నమోదు చేసిందని, అరెస్ట్ కాకుండా ఉండాలంటే వెంటనే విచారణకు సహకరించాలని నమ్మించారు. ఈ ఒత్తిడితో ఆమె తన జీవితకాల కష్టార్జితమైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లను రద్దు చేసి మరీ అక్టోబర్ 2025 నుంచి జనవరి 2026 మధ్య నిందితులు చెప్పిన ఖాతాలకు సొమ్మును బదిలీ చేశారు.డబ్బు పోయాక మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది. నిందితులు విదేశాల్లో ఉండి ఆపరేట్ చేస్తున్నప్పటికీ, వారికి బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన స్థానిక వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. సిన్హా, దినేష్‌చంద్ర అనే ఈ నిందితులు కమీషన్ కోసం దొంగ బ్యాంక్ ఖాతాలు తెరిచి, బాధితుల నుంచి వచ్చే డబ్బును విత్ డ్రా చేసి అసలు ముఠాకు అందించేవారు.అధికారులు ఎవరూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా అరెస్ట్ చేస్తామని బెదిరించరని, 'డిజిటల్ అరెస్ట్' అనే పదం భారత చట్టాల్లో లేదని పోలీసులు మరోసారి స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

## నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలి

### సర్పంచ్ బోడ శంకర్ నాయక్

జన్నారం, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : వచ్చే వేస వి కాలంలో నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సర్పంచ్ బోడ శంకర్ నా యక్ సూచించారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని లోత్‌ొర్రె గ్రామంలో సర్పంచ్ బోడ శంకర్ నాయక్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి గ్రామప్రజల సమక్షంలో పలు అభివృద్ధి కార్యక్రమా లకు తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా సర్పం చ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలా న్ని దృష్టికి ఉంచుకొని నీటిని వృధా చేయకుండా కట్టడి చేయాలని అదేవిధంగా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు ఇవ్వాలని గ్రామంలో వున్న సిసి రోడ్లకు ఇరువైపులా మొరం పొయ్యాలని తీ ర్మానాలను చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకా కుండా రేషన్ బియ్యం లబ్ధిదారులు దేవునిగూడ గ్రామానికి వెళ్లి బియ్యాన్ని తెచ్చుకోవడం ఇబ్బంది గా వుందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకరా

వడంతో బియ్యం తీసుకరావడనికి గ్రామపంచా యతీ ట్రాక్టర్ ను ఉపయోగించుకోవాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు స భ్యులు, మిషన్ భగీరథ ఎఈ నందన్ వర్మ, ఏఎన్ ఎం, ఆశ వర్కర్లు, స్కూల్ టీచర్లు, అంగన్వాడి టీ చర్లు గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మెరుగైన సేవలు అందిచాలి

### కిష్టపూర్ సర్పంచ్ వాసాల నరేష్



జన్నారం, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మెరుగైన సేవలు అందించాల ని సర్పంచ్ వాసాల నరేష్ సూచించారు. జన్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామంలో వున్న అంగ న్వాడీ కేంద్రాన్ని శుక్రవారం రోజున సర్పంచ్ వాసా ల నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగ న్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, రి కార్డులను ఆయన పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం , పోషణ, విద్యా వంటి అంశాలపై అంగన్వాడీ టీ చర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేం ద్రాల ద్వారా పిల్లలకు మెరుగైన సేవలు అందించా లని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ కోల పాల, వార్డు సభ్యులు ముంజంపల్లి సాయి,నల్ల తిరుపతి అంగన్వాడీ టీ చర్లు స్వరూప, అనిత తదితరులు ఉన్నారు.

## విద్యార్థులుజంక్ ఫుడ్ కు దూరం గా ఉండాలి



ఖమ్మం., ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానకాలంలో విద్యార్థులు కృతిమ, కలుషిత ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ ఆర్ బీ.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.శుక్రవారంనాడు కళాశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సహజపోషక ఆహార పదార్థాలను,ఐక్యూఏసి, మైక్రో బయాలజీ,గర్ల్స్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిగ్రీ కాలేజ్ ఫుడ్ ఫెస్ట్ " ప్రదర్శన నుఆయన ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు సందేశాన్ని అందిస్తూ, ప్రకృతిసిద్ధమైన ఆహార దినుసుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఫుడ్ ఫెస్ట్ లో ప్రదర్శించిన హెర్బల్ టీ, జొన్న ఉప్మా, మిల్లెట్ పిజ్జా, హెర్బల్ పానీయాలు, కొర్రల పాయసం తదితర పదార్థాలను పరిశీలించి , అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.జె.అనితకుమారి,, గర్ల్స్ సేఫ్టీ క్లబ్ కోఆర్డినేటర్ డా.గౌస్ షేక్, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం బహుమతులు అందజేశారు

## మున్సిపాలిటీల అభివృద్ధి మోదీతోనే సాధ్యం

### పొంగులేటి సుధాకర్ రెడ్డి



పాలేరు ఆర్ సి ఫిబ్రవరి 06.(విజన్ ఆంధ్ర)తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అభివృద్ధిని గాలికొదిలేశారని బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా వైరా, ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల ఏర్పాటులో అస్తవ్యస్త నిర్ణయాలు తీసుకుందని, గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారే తప్ప, వాటికి అవసరమైన నిధులు గానీ, మౌలిక సదుపాయాలు గానీ కల్పించలేదని విమర్శించారు. డ్రైనేజీ వ్యవస్థ లేక, సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తూ 'అప్పుల పరిపాలన' కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడిన పొంగులేటి, ఎన్నికలకు ముందు 420 వాగ్దానాలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజల చెవిలో పూలు పెట్టారని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు భృతి లేదు, వృద్ధులకు పెన్షన్ లేదు, కల్యాణ లక్ష్మి నిధులు లేవు, తులం బంగారం జాడ లేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ పూర్తిగా జరగలేదని, కేవలం మసిపూసి మారేడు కాయ చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్లలో పెద్ద పెద్ద ప్రకటనలతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో సుపరిపాలన లేదని అన్నారు.గ్రామ పంచాయతీలైనా, మున్సిపాలిటీలైనా నడవాలంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే సాధ్యమవుతోందని పొంగులేటి స్పష్టం చేశారు. ఇంటింటికీ మంచినీరు (జల్ జీవన్ మిషన్) వంటి పథకాలు కేంద్ర నిధులతోనే అమలవుతున్నాయని గుర్తుచేశారు. దేశంలోని 22 రాష్ట్రాల్లో బీజేపీ , ఎన్డీయే కూటమి అధికారంలో ఉందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటేనని, అవి ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతులై, అవినీతి పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఏదులాపురం, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా

## 23 వ డివిజన్ లో బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి కర్రు శంకర్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 06,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 23వ డివిజన్ లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరపున కార్పొరేటర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కర్రు శంకర్ కు ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుంది.గత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిన కర్రు శంకర్ కు స్థానిక ప్రజల మద్దతు భారీగానే ఉంది.కర్రు శంకర్ ప్రచారంలో అందరికంటే ముందుంటూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను, అబద్ధపు వాగ్దానాలను ప్రజల్లో ఎండగడుతున్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ కాలం వెళ్లదీస్తుందని విమర్శిస్తున్నారు.రెండేళ్లలో ఆరు గ్యారెంటీలు గాలికి వదిలేశారని అన్నారు. 23వ డివిజన్ లో అనేక సంవత్సరాలుగా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్లు, డ్రైనేజీలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డులో సమస్యలు తీరాలన్న, అభివృద్ధి చెందాలన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా, బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు.23 వ డివిజన్ అభివృద్ధి కి కృషి చేస్తూ, ప్రజలకు అండగా నిలబడతానని భరోసా ఇస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ ల సారథ్యంలో 23 వ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతమాని హామీ ఇచ్చారు.

# మహిళ కళ్ళల్లో కారంపొడి చల్లి పుస్తెల తాడు దొంగిలింత



జన్నారం, ఫిబ్రవరి 06 (విజన్ అంధ్ర) : మహిళ కళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తి కారంపొడి చల్లి పు స్తెలతాడు దొంగిలించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారంరోజున జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తపాలపూర్ గ్రామానికి చెందిన రా మటెంకి లావణ్య తన భర్త రాజన్న, కూతురు ఆరా ధ్యతో కలసి గురువారం రాత్రి రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి సుమారు 3 గంటల నుం డి 4.00 గంటల మధ్య ప్రాంతంలో ఎవరో ఇంటి ముందుకు వచ్చినట్లు రేకుల శబ్దం కావడంతో లా వణ్య లేచి వెళ్ళి తలుపు తీయగా ఎవరో ముఖాని కి మాస్క్ పెట్టుకొని వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి తాను తెచ్చుకున్న కారం పొడి లావణ్య కళ్ళలో చ ల్లి ఆమెను కొట్టి మెడలో వున్న అందజ 2 తులాల బంగారు పుస్తేల తాడు లాక్కొని పారిపోయడాని లావణ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 6 (విజన్ ఆంధ్ర):విద్యార్థులు రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఒక ప్రణాళిక వేసుకొని కష్టపడి చదవాలని జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ అన్నారు.శుక్రవారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా రెవెన్యూ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.... పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, పరీక్షల సన్నద్ధత పై విద్యార్థులను వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ముఖ్యంగా ' సి ' కేటగిరీ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారికి రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, వెనుకబడిన సబ్జెక్టులను ప్రతిరోజు ఒకటికి రెండుసార్లు చదవాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సి క్యాటగిరి విద్యార్థుల పై మరింత దృష్టి పెట్టి ఫలితాలను మెరుగుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనసేన కార్పొరేటర్లకు మద్దతుగా సినీ నటుడు తనిష్ ప్రచారం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో జనసేన కార్పోరేటర్ అభ్యర్థులకు మద్దతుగా సినీ నటుడు తనిష్ శుక్రవారం11వ నరేష్ కుమార్ 31వ డివిజన్ లక్ష్మమ్మ,33 డివిజన్ శ్రీదేవి , 36 డివిజన్ బాలరాజు లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులు కోసం అల్లాడి తనీష్ , జనసేన పార్టీ మహబూబ్నగర్ ఎలక్షన్ ఇన్చార్జ్ బొర్ర వెంకట అప్పారావు , మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ మహబూబ్నగర్ జనసేన యువజన విభాగం పి.ఆర్ రఘు విద్యార్థి విభాగం భరద్వాజ్, వీర మహిళ విభాగం గుమ్మడి శ్రీ వల్లి,ఇూఎష్ట్రశీఁ కమిటీ మెంబర్స్ సాయిజయంత్ దినేష్ గౌరం సాయిచరణ్ జనసేన నేతలు మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈరోజు నాలుగో తేదీన సాయంత్రం 2 వ డివిజన్లో అభ్యర్థి వీ. ప్రశాంత్ గారితో కలిసి ప్రచారంలో పాల్గొన్న మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ ఇంచార్జ బొర్రా వెంకట అప్పారావు , మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , రఘు,శంకర్, భరద్వాజ్, మహిళా నాయకురాలు శ్రీవల్లి మరియు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులకు నియమించ బడిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి, ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల విధులకు నియమించ బడిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. ఇందుకు గాను అన్ని మున్సిపాలిటీల లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.మునిసిపల్ ఎన్నికల పై శుక్రవారం అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని అందువలన ఎన్నికల విధులలో నియమితులైన ఉద్యోగులందరూ ఫామ్ -12 సమర్పించాలని కోరారు .ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల విషయమై మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు లేఖ ద్వారా తెలియజేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ పై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఓటరు చీటీల పంపిణీలో భాగంగా అన్ని మున్సిపాలిటీలలో 54% చీటీలను పంపిణీ చేయడం జరిగిందని ,రేపు సాయంత్రంలోగా 100% చీటీలు పంపిణీ చేయాలన్నారు. బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించుకుని సేఫ్ కస్టడీలో ఉంచాలని, బ్యాలెట్ పేపర్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు మార్కుడ్ కాపీని సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించుకోవాలని, ఏ పోలింగ్ కేంద్రానికి ఏ బ్యాలెట్ బాక్స్ ను పంపిస్తున్నది స్పష్టంగా మార్క్ చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను మరోసారి పరిశీలించాలని, ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ,కౌంటింగ్ కు సంబంధించి జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ పరిశీలన, సైలెన్స్ పీరియడ్ గురించి అన్ని రాజకీయ పార్టీలకు ,పోటీలో ఉన్న అభ్యర్థులకు విస్తృతంగా తెలియజేయాలని, మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో ఒకే విధంగా ఉండేలా ఏర్పాటు చేయడం, వాటికి కేటాయించిన సిబ్బందికి శిక్షణ ఇవ్వడం పూర్తి చేయాలన్నారు.పోలింగ్ రోజున అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఏలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని గుర్తింపుగా చూయించి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రతి 2 గంటలకు ఒకసారి ఓటింగ్ శాతం పంపించాలని ఆదేశించారు.ఈ నెల 13న నిర్వహించే ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ కేంద్రాలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మీడియా కేంద్రం ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో వినియోగించే టేబుల్లు, కౌంటింగ్ ఏజెంట్ల నియామకం వంటివి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ, చండూర్ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడారు.

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 06,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ. ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36 బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30 బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, చెన్నూర్ లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో, క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నూతన టైప్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

## నిరు పేద గ్రామీణ యువతకు ఉచితంగా 45 రోజులు శిక్షణ




ఖమ్మం ఆర్ సి, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) స్థానిక నెహ్రూ నగర్ లో సావిత్రి టైప్ ఇనిస్టిట్యూట్ కందుకూరి శ్రీరామ్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం జరిగింది . నిరు పేద గ్రామీణ యువత కు ఉచితంగా 45 రోజులు నేర్పించబడును అని టైపు స్కిల్స్ లేక అనేక ఉద్యోగ అవకాశాలు యువత కోల్పోతున్నారు . అంతే కాకుండా ఐటీ, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు అందుకోలేకున్నారు . ఈ సమస్య ని అధిగమించి ముందు కు వెళ్లాలి అంటే ప్రతి ఒక్కరూ టైప్ స్పీడ్, స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకోవలె అనే లక్ష్యం తోసావిత్రి టైప్ ఇనిస్టిట్యూట్ ప్రారఃభించునట్లుఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ పున్న వెలి శ్రవ్య పేర్కొన్నారు . తెల్ల రేషన్ కార్డ్ గల పేదల కుటైప్ మరియు ఇంగ్లీషు నేర్పించి ఉపాధి కల్పించబడునని అన్నారు . ఈ కార్యక్రమంలో జేమ్స్ స్కూల్ డైరెక్టర్ కిరణ్ , విజన్ డైరెక్టర్ బాలినేని వెంకీ నాయుడు , 7టీవీ అధినేత మార్కపూడి పురుషోత్తం , వీ గ్లోబల్ అధినేత శేఖర్ , కెరీర్ అప్ డైరెక్టర్ వినయ్ వర్ధన్ రెడీ , టెక్నాలజీ డైరెక్టర్ గట్టుపల్లి అఖిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైనది

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 6 (విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర ముఖ్యమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పి ఓ , ఏ.పి.ఓ శిక్షణ తరగతులలో , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి ఓ, ఏ .పి.ఓ ల శిక్షణ తరగతులలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు చాలా జాగ్రతగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలన్నారు. పోలింగ్ సామాగ్రిని ఉదయం 8 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఉండాలన్నారు. పోలింగ్ సామగ్రి అన్ని ఉన్నాయా లేవా అని పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ వచ్చాయా లేదా చెక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా అని ముందస్తుగానే చెక్ చేసుకోవాలన్నారు. స్వస్తిక్ గుర్తు, మున్సిపాలిటీలకు సంబంధించిన స్టాంపులు అన్ని వచ్చాయ లేదా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి ఒక్క ఓటరు తన ఓటును బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారా లేదా అని పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ రోజున సమయపాలన పాటించడంతోపాటు ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ప్రకియ ముగిసిన తర్వాత మళ్లీ పోలింగ్ సామగ్రిని జాగ్రత్తగా తీసుకోవాలి రిసెప్షన్ కౌంటర్ లలో అప్పగించాలని తెలిపారు. ప్రతి పి .ఓ, ఏ.పి.ఓ అధికారి తన బాధ్యతను సమర్ధంగా నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, పి.ఓ లు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు నువ్వా నేనా

## ఎమ్మెల్యే ఎన్నికల్లాగా మంత్రి పొన్నం మాజీ ఎమ్మెల్యే వోడితల ప్రచారం హోరాహోరు ప్రచారం

## ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురేద్దాం కాంగ్రెస్

## ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ జెండా ఎగిరిద్దాం టిఆర్ఎస్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 6సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక పోరులో అధికార విపక్ష పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి.గతములో ఎప్పుడు ఎన్నడూ లేనంతంగా అన్ని పార్టీలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలో 20వార్డులలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఐ బిఎస్పి కొన్ని స్థానాల్లో జనసేన పోటీపడుతున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రము వచ్చాక గతములో జరిగిన రెండు సార్లు జరిగిన హుస్నాబాద్ పురపాలక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయగా ఈసారి జరిగే హుస్నాబాద్ పురపాలక ఎన్నికల్లో స్థానిక శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ మంత్రి పదవిలో ఉండడంతో ఎలాగైనా మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని గత నాలుగు రోజులుగా ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి గురించి తెలుపుతూ పెద్ద ఎత్తున నువ్వా నేనా అన్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారు.ఇంకో వైపు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గతంలో రెండు సార్లు హుస్నాబాద్ పురపాలక సంఘంపై టిఆర్ఎస్ జెండా ఎగురవేయగా ఈసారి కూడా గట్టి పట్టుతలతో గతంలో తన హయాంలో చేసిన అభివృద్ధి పనుల గురించి తెలుపుతూ 20వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు.గత మున్సిపల్ ఎన్నికల్ల బీజేపీ రెండు కౌన్సిలర్లను గెలువగా మళ్ళీ ఈసారి ఎలాగైనా ఎక్కువ కౌన్సిలర్లను గెలువాలని గట్టి పట్టుదలతో బీజేపీ పోరాడుతుంది.సిపిఐ బీఎస్పీ జనసేన పార్టీలు పట్టు నిలుపుకునూటకు ప్రయత్నం చేస్తున్నాయి. మొత్తం 20 వార్డులలో రోజురోజుకు ఓటరునాడి అంతు చిక్కకుండా ఏమి తెలియకుండా ఓటర్లు మారుతున్నారు. కొన్ని వార్డుల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఏ అవకాశాన్ని వదులుకోకుండా తీవ్ర ప్రయత్నాలు నిర్వహిస్తున్నాయి.ఏ అభ్యర్థి గెలిచిన ఐదు నుంచి పది ఓట్ల మెజార్టీ మాత్రం గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మంత్రి పొన్నంకి మాజీ ఎమ్మెల్యే వోడితలకి తీవ్ర పోటీ అన్నట్టుగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గతంలో టిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు టిఆర్ఎస్ హుస్నాబాద్ మున్సిపాలిటీ కైవసం చేసుకోగా ఈసారి ఈసారి అధికారంలో కాంగ్రెస్ ఉండటం స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పొన్నం ప్రభాకర్ మంత్రిగా ఉండటంతో ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియచేస్తున్నారు. ఎలాగైనా హుస్నాబాద్ లో అత్యధికముగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేవేయాలని నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులను రంగంలోకి దింపి ప్రతి వార్డుకు ఇన్చార్జిలను నియమించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి హుస్నాబాద్ కి చేసిన అభివృద్ధిపై జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.నాలుగు రోజులుగా కౌన్సిలర్ అభ్యర్థులకు కాకుండా ఎమ్మెల్యే ఎన్నికల్లాగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పోటాపోటి ప్రచారం నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఎలాగైనా ఎక్కువ అభ్యర్థులను గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్మన్ దక్కించుకోవాలని గెలుపు అభ్యర్థులను మాత్రమే పోటీలో దించినారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల టిఆర్ఎస్ నాయకులు రంగంలోకి దించి ప్రతి వార్డుకు 20 మంది ఇన్చార్జిలను నియమించి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

# గుడుంబా, బెల్లం తో పాటు బైక్ స్వాధీనం

బోథ్, ఫిబ్రవరి 06,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని ధన్నూర్ నుంచి నాగపూర్ రోడ్డు మార్గం లో రూట్ వాచ్ నిర్వహించగా ఒక బైక్ పైన రాథోడ్ సచిన్ అనే వ్యక్తి ని తానికి చేయగా సుమారు 05 లీటర్ల గుడుంబా లభించినది , ఇట్టి వ్యక్తి నీ గుడుంబా కి ఉపయోగించే నల్ల బెల్లం నీ ఎక్కడ నుంచి తెచ్చినవని విచారించగా అతను బోథ్ మండల కేంద్రం లోని శబరి కిరణ షాప్ నుంచి తెచ్చినానని తెలపగా , తర్వాత శబరి కిరణ షాప్ కి వెళ్లి తనికి చేయగా సుమారు 30 కేజీల నల్ల బెల్లం లభించినది. రాథోడ్ సచిన్, కిరణ షాప్ ఓనర్ సిలారి నరసింహ, దాష్ లపై కేసు నమోదు చేసి, బైక్ సీజ్ చేసినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపినారు, ఇట్టి దాడుల్లో ట్రైనీ ఎస్.ఐ .వి .శ్రీనివాస్, సిబ్బంది కార్తీక్, మొహమ్మద్, దేవేందర్ పాల్గొన్నారు, ఎవరైనా గుడుంబా గానీ, దేశీ దారు గానీ , నల్ల బెల్లం గానీ అమ్మిన, కలిగి ఉన్నరవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపినారు

# కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికలలో దూసుకు వెళ్తున్న కారు!

**రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజల ఆదరణ, అభిమానం!**

**కాంగ్రెస్ పార్టీకి ఒకసారి ఓట్లు వేసిమోసపోయాం ఇక మోసపోము అంటున్న కొల్లాపూర్ పట్టణ ప్రజలు!**

**ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు**

**ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను 100 రోజుల్లోనే పూర్తి చేస్తామని, చేయలేని దద్దమ్మ ప్రభుత్వం**

**నిరంతర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి!**



కొల్లాపూర్ ఫిబ్రవరి 6 :(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు తిరిగి చూస్తున్నారు అని ఇంటెలిజెంట్ వర్గాలు, రాజకీయ చర్చలు సూచిస్తున్నాయి అని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీలో కొత్త చేరికలతో ప్రజల సానుభూతి కనిపిస్తున్నాయి అని, కెసిఆర్ అమలు చేసిన ఎన్నో పథకాలు ప్రజలకు దగ్గరయ్యాయి. ప్రస్తుత పరిస్థితిలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు బస్తీ బాట వ్యూహంతో సిద్ధమై జోరుగా ప్రచారం చేస్తుందని కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని ఒకసారి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి ప్రజలు ఎంతో నరకయాతన పడుతున్నారని. మరొకసారి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోయే స్థితిలో రాష్ట్ర ప్రజలు, కొల్లాపూర్ పట్టణ ప్రజలు ఇక లేరని, మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను బ్రహ్మరథంతో గెలిపించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల్లో అత్యధిక వార్డులు గెలుపొందుతామని ,కెసిఆర్,కేటీఆర్ నేతృత్వంలో పార్టీ వ్యూహరచనలు ముమ్మరంగా సాగుతున్నాయని. ప్రధాన వ్యూహాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 100 రోజులలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు అమలు కాకపోవడాని హైలెట్ చేసి ప్రచారం చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీకి స్థానిక పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు కంటే పార్టీ కారు గుర్తుపై జరుగుతున్న ఎన్నికల్లో అత్యధిక వార్డులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందుతారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ల వారి ఇన్చార్జిల నియమించి క్షేత్ర సాయి పనులను వేగవంతం చేశామన్నారు. ఇక బస్తి బాట వ్యూహం పేదల బస్తి ప్రజల వైపు ప్రత్యేక దిష్టి పెట్టి బస్తీబాట కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. గ్రామీణ బలాన్ని పట్టణాల్లోకి తీసుకురావడం కొత్త చేరికలతో పాటు స్థానిక నేతలను బలోపేతం చేయడం ప్రధాన భాగంగా బిఆర్ఎస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంది అని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వివరించారు. పేరుకే రాజీవ యువ వికాసం దరఖాస్తులు?? దరఖాస్తులను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసంలో కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో యువత దరఖాస్తు చేసుకుంటే నేటి వరకు పేపర్ పై లోన్లు సెలెక్ట్ అయినట్లు పేర్లు రాశారే తప్ప ?ఏ ఒక్కరికి సబ్సిడీ లోన్లను మంజూరు చేయలేకపోయారని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వానికి తమ ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్తామని కొల్లాపూర్ పట్టణ ప్రజలు అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. **వృద్ధులకు వితంతువులకు ఇస్తామన్న 4000 రూపాయల పెన్షన్ మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వృద్ధులకు, వితంతువులకు వస్తున్న 2000 రూపాయల పెన్షన్ను పెంచి 4,000 రూపాయల వరకు ఇస్తామని ఇవ్వనందుకు రాష్ట్ర ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వెయ్యాలనా అని వృద్ధులు వితంతువులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. వికలాంగులకు పెంచి ఇస్తామని చెప్పిన 6000 పెన్షన్ నేటికీ అమలు కాలేదు అని,ఇలా పూటకు రోజుకు ఒక మాయ మాటలు చెబుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఓట్లు అడిగే నైతిక స్థితి లేదని, మళ్ళీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను గెలిపించబోతున్నారని బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసిఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం పెళ్లయిన ఆడపడుచుకు 1 తులం బంగారాన్ని ఇస్తానని ఇవ్వనందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వెయ్యాలనా అని , కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన పథకాలను ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోగా, రోజుకొక మాయ మాటలు చెబుతూ తన ఉనికిని కాపాడుకోవడానికి అదిగో ఈ పథకం ఇదిగో ఆ పథకం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప?? తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక మార్గాన్ని ఎంచుకోవడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం రైతు కూలీలకు 12000 వేల రూపాయలను ఎవరికైనా ఇచ్చారా?? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? అని రైతులు స్థానికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. **ఇస్తామన్న నిరుద్యోగ భృతి 3000లు ఏమైంది** నిరుద్యోగ భృతి కింద తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలను ఇస్తానన్నారు నేటి వరకు ఏ ఒక్కరికి ఇవ్వలేకపోయారు అని బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వానికి గుర్తు చేశారు. మీరు ఇచ్చింది కేవలం రెండే రెండు అది మహిళలకు ఫ్రీ బస్ , ఫ్రీ కరెంటు, ఇవి తప్ప 6 గ్యారెంటీలు పూర్తిస్థాయిలో 100రోజుల్లో అమలు చేయలేకపోయారు .అలాగే 6 గ్యారెంటీలను420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల ముందు ఎన్నెన్నో మోసపూరితమైన మాటలను చెప్పి ప్రజలను నమ్మమలికి ఓట్లు వేయించుకున్నారు. తీరా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మా సమస్యలు నెరవేడుతాయని తమ ఓట్ల ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే ప్రజలను ప్రజల సమస్యలను రైతుల సమస్యలను గాలికి వదిలేసి యదేచ్చగా ఇల్లీగల్ దందాలు అరాచకాలు చేస్తున్నారు. ఇక రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరని మళ్ళీ మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించబోతున్నారని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపు కేంద్రాలు పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర జిల్లాలో ఈనెల 11వ తేదిన మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఎన్నికల అనంతరం ఈ నెల 13 న లెక్కింపుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేశారు. లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవి తో కలిసి పరిశీలించారు. పాలమూరు యూనివర్సిటీ డిపార్ట్మెంట్ అవ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం లో మహబూబ్ నగర్ కార్పొరేషన్,దేవరకద్ర మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు,ఫార్మాస్యూటికల్ కళాశాల భవనం లో భూత్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కౌంటింగ్ కేంద్రం లలో కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్, సాధారణ పరిశీలకులు సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపుకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రిలను మునుముందుగా సమకూర్చాలని లెక్కింపుకు వచ్చే ఉద్యోగులు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బారికేడింగ్,టేబుల్స్ ఏర్పాట్ల చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ మురళీ మోహన్ రెడ్డి,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్, ఫిబ్రవరి 06,(విజన్ ఆంధ్రా); మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వర్తించే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శిక్షణలో, శిక్షకులు అందించే వివరాలను సమగ్రంగా తెలుసుకొని ఎన్నికల్లో విధుల్లో పాల్గొనాలని అన్నారు. సిబ్బందికి సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియను మొత్తం దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికారులు బాధ్యత యుతంగా పనిచేయాలి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 6 (విజన్ ఆంధ్ర):2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో పిఓ, ఏపీవో శిక్షణా తరగతుల్లో అదనప కలెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .మున్సిపల్ ఎన్నికలలో ప్రిసైడింగ్ , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఉందన్నారు . పోలింగ్ సామగ్రిని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి బాలెట్ పేపర్స్, పోలింగ్ బాక్సులు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా పోలింగ్ బాక్స్ ఓపెన్ చేయడం , సీల్ వేయడం చాలా ముఖ్యమైన అంశం కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం నిక్ష్పాక్షకంగా ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,తహసిల్దార్,ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గా ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 49వ డివిజన్ నుంచి మరోసారి కార్పొరేటర్ గా ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ సతీమణి ప్రసన్న ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని పీకే రెడ్డి కాలనీ శేషాద్రి నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే కాలనీలలో ఐమాక్స్ లైట్లు, రోడ్లు ,డ్రైనేజీలు ,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేశానని తెలిపారు. కార్పొరేషన్ నిధులు అధికంగా తీసుకువచ్చి 49వ డివిజన్ ను మున్సిపాలిటీ కార్పొరేషన్ లోని అన్ని వార్డులకు ఆదర్శంగా తీర్చిదిద్దానని అన్నారు. ప్రచారానికి కాలనీవాసులు ప్రజలు భారీగా తరలివచ్చారు. యువకులు మహిళలు పాల్గొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్ గౌడ్ అనుచరులు కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ కు ఆర్టీసీ బస్సుకు దారి ఇవ్వని రోడ్డుపై ఆగిన వాహనాలు!!

**ఒకవైపు యాక్సిడెంట్ అయిన మనిషినీ ఆసుపత్రికి చేర్చడానికి సైరన్ తో వస్తున్న అంబులెన్స్ కు దారిని ఇవ్వని వాహనాలు!!**

**రోడ్లపై చల్లచదులుగా ఆపుతున్న వాహనాలపై నిఘా కరువు?**

**ప్రధాన మెయిన్ రోడ్డుపై ఆపుతున్న వాహనాలకు పోలీసులు చాలాన్లు వేస్తే తప్ప మార్పు రాదంటున్న స్థానికులు**




కొల్లాపూర్ ఫిబ్రవరి 6 : (విజన్ ఆంధ్ర) రోజురోజుకు సమాజంలో ఉన్న కొందరు వ్యక్తుల్లో మానవత్వం అనేది మంట కలిసి పోతుంది. ప్రజలకు అత్యవసర సేవలను అందిస్తున్న108 అంబులెన్స్ కు ఆర్టీసీ బస్కు దారి ఇవ్వాల్సిన వాహనాదారులు సైరన్ తో వస్తున్న అంబులెన్స్ కు దారిని ఇవ్వాలన్న సంగతిని మరిచి మెయిన్ రోడ్డు పైనే వాహనాలను నిలిపి తమ పనిని చూసుకుంటున్నారు. ఇలాంటి సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోడ్డుపై వస్తున్న అంబులెన్స్ కు ఆర్టిసి బస్సు కు కొందరు వాహనాదారులు దారినివ్వలేదు. దారి లేకపోవడంతో కొంత సమయం ఆర్టిసి బస్సు 108 అంబులెన్స్ రోడ్డుపైనే నిలిచిపోయాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ కు దారిని ఇవ్వాలని వాహనాదారులకు చెప్పారు. అంబులెన్స్ లో పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామ శివారులో శుక్రవారం చిన్నపాటి యాక్సిడెంట్ అయి ఒక వ్యక్తి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో పక్కనే ఉన్న రైతులు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి అతని అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించడానికి పంపించారు. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో తీసుకొని వస్తున్న 108 అంబులెన్స్ సిబ్బందికి పెంట్లవెల్లి ప్రధాన మెయిన్ రోడ్డుపై వాహనాలు అడ్డు ఉండడంతో అంబులెన్స్ ముందు ఆర్టీసీ బస్సుకు అంబులెన్స్ కు కొద్ది సమయం దారినివ్వలేదు, ఒకవైపు గాయపడిన వ్యక్తికి తీవ్ర రక్తస్రావంతో అంబులెన్స్ లో గుణపాలాతో కొట్టుమిట్టాడుతుంటే కనీసం మానవత్వం అనేది మరిచి రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాల నిలిపి దారినివ్వాలి అన్న సంగతిని మరిచారు. ఇలా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను ఆపుతున్న వ్యక్తులపై పోలీసుల నిఘా కరువైందా?? లేదా పోలీసులు చెప్పిన యధావిధిగా అలాగే వాహనాలను రోడ్డుపై ఆపుతున్నారా అని స్థానికులలో చర్చలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ , ఇటీవల పోలీసులు రోడ్డు భద్రత నియమాలను పాటించని కొన్ని కార్యక్రమాలు చేసిన, కొందరు వాహనాదారుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం విడ్డూరంగా ఉందని వాళ్ళ అన్నారు. ఇక పోలీసులు ఉన్నతాధికారులు వాహనాదారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్లపై అడ్డదిడ్డంగా ఆపుతున్న వాహనాలకు చాలాన్లు వెయ్యాలని పోలీస్లను ప్రజలు కోరారు.

## నేరెడ్మెట్ పోలీసులు, అపెక్స్ బ్యాంకు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన



మల్కాజిగిరి, ఫిబ్రవరి 6,(విజన్ ఆంధ్ర): సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ మరింత జాగ్రత్తగా ఉండాలని అపెక్స్ బ్యాంక్ మేనేజర్ మౌనిక సూచించా రు. శుక్రవారం నేరేడ్మెట్ పరిధిలోని చంద్రబాబు కాలనీలో అపెక్స్ బ్యాంక్, నేరేడ్మెట్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని సుమారు 120 మంది కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపెక్స్ బ్యాంక్ మేనేజర్ మౌనిక, బ్యాంక్ సిబ్బంది పలువురు మాట్లాడుతూ, ఓటీపీ షేరింగ్ మోసాలు, ఫేక్ కాల్స్, ఫేక్ లింకులు, కేవైసీ అప్డేట్ పేరుతో జరిగే మోసాలు, ఆన్లైన్ లోన్ యాప్ల ద్వారా జరిగే వేధింపులు మోసాలు గురించి వివరించారు. నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. సాయిఅవినాష్, సైబర్ వారియర్ కాంతయ్య, హెడ్ కానిస్టేబుల్, పెట్రోల్ మొబైల్--2 సిబ్బంది శ్రీను తదితరులు మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు ఉపయో గిస్తున్న కొత్త పద్ధతులు, ముఖ్యంగా లోన్ యాప్ల ద్వారా ఫోన్ డేటా దుర్విని యోగం, సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, ఆన్లైన్ ఫ్రాడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ,లేదా ఞఎఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. వెంటనే ఫిర్యాదు చేస్తే నష్టం జరిగిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11న సెలవు

### ప్రతి ఒక్కరూ ఓటు హక వినియోగించుకోండి

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 6,(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న ఆయా మున్సిపాలిటీల పరిధిలో సెలవు దినం ప్రకటించామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని మూడు చింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఈ నెల 11న మున్సిపల్ ఎలక్షన్ ల సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, దుకాణాలు, కర్మాగారాల పనిచేసే సిబ్బందికి తమ ఓటు హక్కు ను వినియోగించుకోవడానికి తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1988, ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1974 ప్రకారం ఈ నెల 11న వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని సంబం ధిత యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు.

## ఇంగ్లీష్ నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరచుకోవాలి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో ఐక్యూఏసీ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ నైపుణ్యాలతో పాటు జ్ఞాపకశక్తిని ఎలా మెరుగుపరచుకోవాలి అనే అంశంపై వర్క్షాప్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలలోని అన్ని గ్రూపుల విద్యార్థులకు ఇన్నోవేటివ్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా హైదరాబాద్లోని ఆంగ్లయగ్నం ఇన్స్టిట్యూట్ అఫ్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ శ్రీ. ఎ.ఎస్. రెడ్డి పాల్గొన్నారు. ఆయనను ఇంగ్లీష్ ట్రైనర్గా 20 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. మోటివేషనల్ స్పీకర్గా, టి శాట్ మరియు ఇతర వేదికలపై నిపుణుల ప్రసంగాలు అందిస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారు. జ్ఞాపకశక్తి పెంపొందించుకునే పద్ధతులు, చదువు మీద ఏకాగ్రత, రోజువారీ అలవాట్లు మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే సులభమైన మార్గాల గురించి విద్యార్థులకు వివరించారు. జ్ఞాపకశక్తి అభివృద్ధి ద్వారా విద్యార్థులు విద్యలో మరియు వ్యక్తిత్వ వికాసంలో ముందుకు సాగవచ్చని తెలిపారు. రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగుదలకు సంబంధించిన ప్రత్యేక పద్ధతులను మరియు ఇంగ్లీష్ భాషను సరైన విధంగా ఉపయోగించే సాంకేతికాలను శిక్షణగా అందించారు. 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వర్క్షాప్లో భాగంగా నిర్వహించిన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి, గ్లోబల్ స్థాయిలో పోటీ సామర్థ్యం, ఉపాధి అవకాశాలు మరియు ఇతర రంగాల్లో ఎదగడానికి విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఎంత ముఖ్యమో వివరించారు. ఞూాజ కోఆర్డినేటర్ డా. జె. శ్రీదేవి విద్యార్థుల సామర్థ్యవృద్ధి కోసం, ముఖ్యంగా జ్ఞాపకశక్తి మరియు ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం ఇటువంటి వర్క్షాప్లు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా, ప్రేరణాత్మకంగా నిలిచింది. ఈ వర్క్షాప్ నిర్వహణలో ఞూాజ సభ్యులు డా. పి. ఉషా, డా. ఎన్. మార్కండేయ, వసంతి నిర్వహణ సభ్యులుగా పాల్గొన్నారు.

## మున్సిపల్ విలీనమైన నాంపల్లి ఐదవ వార్డులో బొజ్జ భారతి గడప గడప ప్రచారం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర)వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొజ్జ భారతి గడప గడప ప్రచార కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ మండలం అధ్యక్షులు పిల్లి కనకయ్య నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా బొజ్జ భారతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుపై ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము పనిచేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అభివృద్ధే లక్ష్యంగా ప్రచారంలో దూసూకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి జీ రాధా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి రాధ అభివృద్ధే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని రబియా నగర్, విఘ్నేశ్వర నగర్ , శ్రీరామ్ నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండటం వల్ల కార్పొరేషన్ అభివృద్ధి కూడా వేగమవుతాయని, ఎన్నికల్లో ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా మద్దతు తెలిపాలని ఆమె కాలనీలలో ప్రచారం నిర్వహించారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతులకు రుణమాఫీ విద్యార్థులకు ఉచిత భోజనం రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వార్డులో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కారం చేసి కార్పోరేషన్ పరిధిలోని అన్ని పనులు సమకూర్చి అభివృద్ధి చేస్తానని ఓటర్లకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాధా కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



హౌహౌవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి టెండర్ ఓట్లు పడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ లో, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ లో ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి టెండర్ ఓట్లు పడకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏవైనా అనుమానాలు ఉంటే మరో గుర్తింపు కార్డును అడిగి ధృవీకరించుకోవాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తులు ఎవరు బ్యాలెట్ పేపర్ ను బయటకి తీసుకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఓటు వేసిన తర్వాత ఓటరు వేలికి సిరా చుక్కను విధిగా, స్పష్టంగా పెట్టాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాలని, పొరపాట్లకు తావివ్వకూడదని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్లను పక్కాగా తనిఖీ చేయాలి బ్యాలెట్ పేపర్ల తనిఖీ పక్కాగా చేయాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పెబ్బేరు, కొత్తకోట మున్సిపల్ కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాలెట్ పేపర్ల తనిఖీని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లలోని వివరాలు ఫారం 7 లో ఉన్న విధంగా ఉన్నాయో లేదో పక్కా గా చెక్ చేసుకోవాలని సూచించారు. ఇలాంటి మిస్టేక్స్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఒకే అభ్యర్థి పేరు రెండు వేర్వేరు వార్డుల్లో లేకుండా చూసుకోవాలని సూచించారు. అభ్యర్థులందరికీ కౌంటింగ్ నోటీసు కూడా ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, ఆర్డీఓ సుబ్రమణ్యం ఆయా మున్సిపల్ కమిషనర్లు తహసిల్దార్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 55 వ డివిజన్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### గాండ్ల సత్యమ్మ గెలుపు.. అభివృద్ధి కి మలుపు



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 06,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 55 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాండ్ల సత్తెమ్మ గెలుపు ఖాయమని డివిజన్ లోని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిన సత్తెమ్మ కు ఈ మారు ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం అందించనున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలే విజయానికి నాంది అవుతాయని గాండ్ల సత్తెమ్మ పేర్కొంటున్నారు. గతంలో గాండ్ల సత్తమ్మ భర్త కౌన్సిలర్ గా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రారంభం నుండే 55వ డివిజన్లో సత్తెమ్మ కుమారుడు గాండ్ల శేఖర్ విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని డివిజన్లోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. డివిజన్లో ఎలాంటి సమస్యలున్న పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడంలో గాండ్ల శేఖర్ అహర్నిశలు కృషి చేశారు. వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలే కాకుండా అనేక పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ప్రజలకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. ఒక్క అవకాశం కార్పొరేషన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి ని అందలం ఎక్కిస్తామని అన్నారు.

## ఘనంగా ఖర్మాన్ఘాట్ లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( అకెళ్ళ. విశ్వనాథ్): వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తున్న ప్రముఖ "మాంగళ్య షాపింగ్ మాల్" నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందుతూ, ఇప్పటికే మాంగళ్య తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో తన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ లేటెస్ట్ ట్రెండ్ కలెక్షన్స్ ను కస్టమర్లకు అందుబాటులోకి తీసుకొస్తూ శరవేగంగా దూసుకెళుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని ఖర్మాన్ఘాట్ ప్రాంతంలో మాంగళ్య షాపింగ్ మాల్ తన 28వ శాఖను శుక్రవారంనాడు ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన చేసి మాంగళ్య షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. మాల్లోని వివిధ విభాగాలను సందర్శించి, అక్కడి కలెక్షన్లను ఉత్సాహంగా పరిశీలించారు. అనంతరం శ్రీలీల విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ,ఖర్మాన్ఘాట్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రత్యేక అతిథిగా ఎల్ బి నగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, ఈ నియోజకవర్గం లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభించినందుకు అభినందించి ఈ షాపింగ్ మాల్ వల్ల యువతీ యువకులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్, నిర్వాహకులు మాట్లాడుతూ,"ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను మాంగళ్య అందుబాటు ధరల్లో అందించడమే తమ విజయ రహస్యం అని తెలిపారు. అట్లాగే, తమ స్వంత హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్కు అనుగుణంగా డిజైన్ చేస్తూ, వస్త్ర వ్యాపార రంగంలో ముందడుగు వేస్తూ విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ఈమాంగళ్య షాపింగ్ మాల్లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్లతో పాటు, వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకంగా రూపొందించిన భారీ వెడ్డింగ్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలుపుతూ, ఈ మాల్ ప్రారంభంతో ఖర్మాన్ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజలు పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చునని తెలియజేశారు.

## వ్యాక్సిన్ హెల్త్ స్టాఫ్ అసోసియేషన్ మెంబర్స్

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 6, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి):
యూపీఎస్సీ ఇందిరానగర్ సంగారెడ్డి లో హెపటైటిస్ బి వ్యాక్సిన్ హెల్త్ స్టాఫ్, డెంటల్ అసోసియేషన్ మెంబర్స్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎం వసంతరావు డిఎంహెఆర్ లో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో , డాక్టర్ మనోహర్ రెడ్డి డిఎస్ఓ డాక్టర్ శశికర్ యూపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## వదిపేట పూసుగుప గామాల మధలో నూతనగా నిరితమవుతున బిడి నిరాణ పనులను పరిశీలిచిన జిలా ఎసీ రోహిత్ రాజు

భదాది కొతగూడె జిలా పతినిధి ఫిబవరి 6 (విజన్ ఆధ)చర మడలలోని ఏజెనీ పాత వాసులకు మెరుగైన రవాణా సౌకరాలను అదిచేదుకు వదిపేట పూసుగుప గామాల మధలో నాలుగు కోట యాభై లక్షల రూపాయల వయతో నూతనగా నిరితమవుతున బిడి పనులను శుకవార జిలా ఎసీ రోహిత్ రాజు పరిశీలిచారు.బిడి నిరాణ పనులను తరితగతిన పూరిచేయాలని అకడ ఉన అధికారులకు సూచిచారు.దుముగూడె పోలీస్ సేషను సదరిచిన ఎసీజిలా ఎసీ రోహిత్ రాజు శుకవార దుముగూడె పోలీస్ సేషన్ ను సదరిచి అకడ విధులలో ఉన పోలీస్ అధికారులు సిబదికి పలు సూచనలు చేశారు.రోడు పమాదాల బారిన పడకుడా సైబర్ నేరాల పట పజలకు నిరతర అవగాహన కారకమాలను ఏరాటు చేయాలని సూచిచారు.పోలీస్ సేషన్ పరిసరాలను ఎలపుడూ పరిశుభగా ఉచుకోవాలని సూచిచారు.పోలీస్ సేషనో పనిచేసున సిబది సమసలను తెలుసుకుని వాటి పరిషారానికి కషి చేసామని హామీ ఇచారు.ఈ కారకమలో భదాచల ఏఎసీ వికాత్ కుమార్ సిగ్ ఎసి ఇనెకర్ శీనివాస్ ఎసై గణేష్,మరియు సిబది పాలొనారు.

## ఎన్నికల నిబంధనలను మైక్రో అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు

### -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర రెండవ సాధారణ మున్సిపల్ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా ఎటువంటి నియమ నిబంధనలను ఉల్లంఘించకుండా జరుగుతున్నాయా మైక్రో ఆబ్జర్వర్ లు నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎస్.వి.ఎస్ కళాశాల ఆడిటోరియం లో శుక్రవారం జరిగిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ దేవరకద్ర మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికలు నిర్వహించబడుతున్నందున, ఎన్నికల ప్రక్రియను నిశితంగా గమనించేందుకు గుర్తించబడ్డ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని అదే విధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు కూడా సజావుగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారుఅయితే మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల తో పోల్చుకుంటే భిన్నంగా ఉంటాయని, ఇవి రాజకీయ పార్టీల ఆధారంగా జరిగే ఎన్నికలు కావడంతో, పోటీ తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా గమనిస్తూ, ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలకు విరుద్ధంగా జరిగే ఏ చిన్న ఘటన జరిగినా నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో జరిగే ప్రతి ఘటనను మైక్రో అబ్జర్వర్ నివేదికలో నమోదు చేసి, తప్పనిసరిగా అబ్జర్వర్కు రిపోర్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మొత్తం 36 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వీరిని మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో గుర్తించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో నియమించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## పందిళ్ళపల్లి ప్లాటు వ్యవహారంలో వెలుగు చూచిన నిజాలు ఎన్నో

### 2012 సంవత్సరంలో నిబంధనలకు విరుద్ధంగా రికార్డులలో నమోదు వాస్తవమే
### ఆ తరువాత 2017 లో ఆన్లైన్ ప్రక్రియ దర్జాగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘన పంచాయతీ రికార్డులను ఆసరా చేసుకొని గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసిన రూరల్ సబ్ రిజిస్టర్



చింతకాని, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధి సర్వేనెంబర్ 210 లో ఓ బాధిత కుటుంబం 2004 సంవత్సరంలో కొందరి వద్దనుండి ఖాళీ స్థలం కొనుగోలు చేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఓ మహిళ నాటి పంచాయతీ అధికారులను ప్రసన్నం చేసుకొని కాసులను వలగా విసిరి అక్రమ పద్ధతిలో ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయించుకున్నారు. ఈ వ్యవహారంపై గ్రామానికి చెందిన బాధిత కుటుంబం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి జనవరి 8న గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేశారు. అనంతరం శుక్రవారం మళ్లీ విచారణ జిల్లా కలెక్టరేట్లోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ఇన్చార్జి డిపిఓ రాంబాబు పంచాయతీ కార్యదర్శులను అక్రమంగా రికార్డులలో నమోదు చేయించుకున్న మహిళను విచారణ చేశారు. అనంతరం ఇన్చార్జి డిపిఓ మాట్లాడుతూ 2012 సంవత్సరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింకు డాక్యుమెంట్లు లేకుండా బాధితుడికి సమాచారం తెలియకుండా ఎలా నమోదు చేశారు అంటూ నాటి పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబును ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై క్షుణ్ణంగా వివరాలు సేకరిస్తూ రాతపూర్వకంగా రాసి ఇవ్వాలంటూ ఆదేశించారు. కాగా సదరు పంచాయతీ కార్యదర్శి రికార్డులు కాలిపోయినట్లు అంతకు ముందు నుండే రికార్డులలో ఉన్నదని జిల్లా పంచాయతీ అధికారి ముందు అన్నారు. ఈ విషయంపై బాధితులు జోక్యం చేసుకొని 2004లో కొనుగోలు చేశాం కానీ తండ్రికి రాసిన అగ్రిమెంటు 2007లో ఉండటం విశేషం. పంచాయతీ రెవిన్యూ విధులు నిర్వహించే అధికారి సమయంలో రికార్డులు కాలిపోయినట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. 2004 2005లో రికార్డులు కాలిపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు సమాచారం. సంబంధిత జిల్లా అధికారి క్షుణ్ణంగా పరిశీలించి ఆ ప్లాట్ వ్యవహారంలో జరిగిన వ్యవహారాలను బాధిత కుటుంబం ఎదుట వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ స్పందించి చొరవ తీసుకొని ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న పంచాయతీ కార్యదర్శులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం ఒక ప్రకటనలో వేడుకుంటుంది.

## ఏదులాపురంలోకాంగ్రెస్లోకి క్యూలి

### మంత్రి పొంగులేటి సమక్షంలో చేరికలు



ఖమ్మం ఆర్ సి, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా "షాక్" ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.లిమంత్రి సమక్షంలో భారీ చేరికలుశుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది. బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందిగెలుపు ముంగిట శిరీషా రెడ్డిఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. "అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని" ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే మొదటి క్లీన్ స్వీప్ వికారాబాద్ మున్సిపాలిటీ

### 34 వార్డులలో నూటికి నూరు శాతం విజయం తథ్యం
### ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం
### వికారాబాద్ మొదటి నుండి కాంగ్రెస్ కు కంచుకోట
### మీడియా సమావేశంలో మాట్లాడిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. 34 వార్డులలో ఇప్పటికే రెండు వార్డులను ఏకగ్రీవంగా గెలుచుకున్నామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల సత్య భారతి వేడుక వేదికలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టుబట్టి వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధికి 100 కోట్ల నిధులను మంజూరు చేయించుకున్నారని ఆయన గుర్తు చేశారు. వాణిజ్యం వ్యాపారరంగాలు అభివృద్ధి చెందేందుకు తగిన ప్రోత్సాహం ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగే విధంగా మున్సిపల్ సీట్లను రిజర్వ్ చేశామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుండి దశలవారీగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిందని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరదుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణానికి సంబంధించిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. వికారాబాద్ ను మేజర్ టూరిజం హబ్ గా చేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎందరో నిరుద్యోగులకు టూరిజం ద్వారా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీకి సీక్రెట్ గా పని చేస్తుందని ఆయన ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు గ్రూప్ వన్ పరీక్షలు ఎందుకు నిర్వహించలేదని ఆయన ప్రశ్నించారు. ఎందరో నిరుద్యోగుల పాలిట యమపాశంలా చేశారని ఆయన ధ్వజమెత్తారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పట్టుబట్టి వికారాబాద్ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేవలం ఒక్క సంవత్సరానికే మంజూరు చేయించుకున్నారని ఆయన సభాముఖంగా గుర్తు చేశారు. మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి గడ్డం అనన్య, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ డిసిసిబి డైరెక్టర్ నేనావత్ కిషన్ నాయక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ చీమలదరి నరోత్తం రెడ్డికోలుకుంద సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర నారాయణ పేట జిల్లాలో టీజీ ఎంఐఎస్ డీసీ ఏజెన్సీ చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ. 34 కోట్ల తో చేపట్టిన 150 పడకల మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆ తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు 90 శాతం పనులు పూర్తయిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను నెల లోపు పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. అనంతరం రూ. 26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/ జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ. 40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మదర్ చైల్డ్ హాస్పిటల్) నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. కాలేజీలో రెండు బ్లాకులలో నిర్మాణంలో ఉన్న స్టడీ హాల్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం చుట్టూ కూడా ప్రహరీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఐఎస్ డీసీ ఈ ఈ వేణు గోపాల్, చేనేత జౌళి శాఖ అధికారి సాయిబాబా, ఏ. ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

# కండువాలు మారాయి తప్ప వారి బుద్ధి మారలేదు

## మున్సిపల్ ఎన్నికల్లో పీవో ఏ పీవో ల పాత్ర కీలకం

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర మున్సిపాలిటీ ఎన్నికలలో పివో ఏపీఓల పాత్ర కీలకమని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం మక్తల్ మున్సిపాలిటీకి కేటాయించబడిన పీవో,ఏపీవోలకు మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలలో పనిచేసిన అనుభవంతో మున్సిపాలిటీ ఎన్నికలను కూడా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను జరిపించాలని, పీవో లు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అందులోని నియమ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం వరకే ముగిసిందని, వెంటనే ఓట్ల లెక్కింపు ఉండేదని, కానీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపునకు మధ్యలో ఒక రోజు గ్యాప్ ఉంటుందని ఆమె తెలిపారు. కాగా శుక్రవారం నాటి శిక్షణ కు కొందరు పీవోలు, ఏపీవోలు నిర్ణీత సమయంలో హాజరు కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అందరూ నిబద్ధత తో పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఆలస్యంగా ఎంతమంది వచ్చారో పేర్లు రాసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు కు సూచించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి ఈ నెల 7,8 తేదీలలో వారి వారి మున్సిపాలిటీ కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ కు ఆలస్యంగా వచ్చినట్లే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి కూడా రావద్దని, ఆ రోజు ఉదయం 9 గంటల వరకు మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ కేంద్రానికి విధిగా చేరుకోవాలని ఆమె ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల మాదిరిగా ఈ ఎన్నికలలో దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదని, మక్తల్ పట్టణ పరిధిలో కిలో మీటర్ లోపే పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, మక్తల్ మున్సిపాలిటీ కి సంబంధించి మొత్తం 16 వార్డులకు గాను 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను విజయ వంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, ఇంజినీర్,మేనేజర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా, శిశు సంక్షేమానికి శుక్రవారం సభ

### ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ జిల్లా ప్రతినిధి 06 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో మహిళలు, పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి శుక్రవారం సభ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.... మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుల సంరక్షణ, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు పోషకాహారం, వైద్య న్యాయ సలహాలు వంటివి వివరిస్తున్నామని అన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణ పై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు నాలుగుసార్లు ఏ.ఎన్.సి పరీక్షలు, ఖరీదైన టీపా స్కానింగ్ వంటివి ఉచితంగా చేసి మందులు అందజేస్తారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు. తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను ఎక్కువ శాతం మంది వినియోగించుకోవడం మంచి విషయమని తెలిపారు. గ్రామంలో 30 సంవత్సరాల దాటిన వాళ్లు 800 మంది ఉండగా 127 మంది బీపీ మందులు, 58 మంది షుగర్ గోలీలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి స్వీకరిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యారని తెలిపారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, తహసీల్దారు రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్, ఉపసర్పంచ్ కట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్, బిజెపిల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**

**లోపయాకార ఒప్పందం తో ఎన్నికల్లో పోటీ**

**కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం**

**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ద్విగుణీకృత అభివృద్ధి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




కరీంనగర్ జిల్లా ప్రతినిధి 06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు రాగానే రాజకీయ పరిమితిలో విషయాలను వివరించుకోవడం సహజమని, ప్రజల ముందు వాస్తవాలను ఉంచడం ప్రజాస్వామ్యంలో భాగమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు తనను ఇంచార్జ్‌గా నియమించిన నేపథ్యంలో గత రెండు రోజులుగా స్థానికంగా పర్యటిస్తున్నానని, ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని విషయాలను తెలియజేయడానికి మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం గారితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఉట్కూరు నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... గత పదేళ్లలో కార్పొరేటర్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించి, తరువాత వారిని పార్టీలలో చేర్పించుకున్న ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పిన బీజేపీ నాయకులకు సూటిగా ప్రశ్నిస్తున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కరీంనగర్ కార్పొరేషన్‌లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే నిజమైన ద్విగుణీకృత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక నాయకులు ఢిల్లీలో ఒక మాట, గల్లీలో మరో మాట మాట్లాడితే ప్రజలు నమ్మరని విమర్శించారు. మంత్రులుగా ఉన్నప్పుడు కరీంనగర్ నగరానికి ఏ అభివృద్ధి చేశారు. స్మార్ట్ సిటీ నిధుల్లో రాష్ట్రం తన వంతు వాటాను పన్నుల రూపంలో చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కులాలు, మతాలు, దేవుళ్ల పేర్లతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప బీజేపీ చేసిన పని ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ పాలనలో సామాన్యులు కనీస అవసరాలకే ఖర్చు చేయలేని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. వరదల సమయంలో కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం ఏమిటో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు సంపాదించి దొంగ యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేసిన విషయం వాస్తవమేనని పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే ఈ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.....**కేంద్రమంత్రి గా వ్యవహరిస్తున్న బండి సంజయ్ కొండగట్టు వేములవాడ ఆలయాల అభివృద్ధికి ఒక పైసైనా మంజూరు చేయించావా అని డిసిసి అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రశ్నించారు. నిధులు మంజూరు చేసే సత్తా లేదనీ, ఎన్నికల సందర్భంగా హిందూ జపం పేరిట ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చావో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు చొప్పదండి జమ్మికుంట హుజురాబాద్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ద్వారా కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి చెందుతాయని పెద్ద ఎత్తున నిధులు వస్తాయని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కరీంనగర్ జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించారని కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎం డి తాజ్, సిరాజు హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, కుంభాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం గడ్డపై ఎగిరేది ఎర్ర జెండానే

### కూనంనేని రోడ్ షోలు, ప్రచార సభలకు అపూర్వ స్పందన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 20, 57, 49, 10, 58. 59. 60 డివిజన్లలో నిర్వహించిన భారీ రోడ్ షోలు, బహిరంగ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం అభివృద్ధిలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర చిరస్మరణీయమని బడుగు బలహీన వర్గాల గొంతుకగా సీపీఐ ఎల్లప్పుడూ నిలబడుతుందని స్పష్టం చేశారు. బస్తీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల నుంచి సంక్షేమ ఫలాల పంపిణీవరకు వరకు ప్రతి అంశంపై తాము పోరాడుతామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అనివార్యమని పేర్కొన్నారు. గడిచిన రెండేళ్లలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశానని, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెట్టేందుకు ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధత గల సిపిఐ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా అహంకారులకు తగినరీతిలో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం



కాంట్రాక్టులు కాదని సామాన్యుడి ముంగిటకు సంక్షేమ ఫలాలు చేరడం, కార్పొరేషన్ సమగ్రంగా అభివృద్ధి సాధించడమే నిజమైన విజయమని ఆయన ఉద్ఘాటించారు. కార్యక్రమాల్లో జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, అభ్యర్థులు మూడ్ గణేష్ సహేరా మహమ్మద్, బోయిన విజయ్ కుమార్ మహమ్మద్ అబ్దుల్ సల్మా, కొచ్చెర్ల రాకేష్ కాంత్ ఇమ్రాన్ మహమ్మద్ బేత అనంతలక్ష్మి, నాయకులు యూసుఫ్, తుమ్మ నర్సయ్య పల్నాటి ప్రశాంత్ అస్మత్, జడల ప్రకాష్, అజీజ్, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలు అన్ని ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందజేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీలోని 12 వార్డు అభ్యర్థి కలంకర్ దిలీప్, 13 వార్డు అభ్యర్థి రిజ్వాన బేగం ముబారక్ అలి,14 అభ్యర్థి అందే మోహన్ వార్డులలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ లను, ప్రభుత్వ ఆసుపత్రులలో, విద్యాలయాలలో క్యాంటీన్లను మంజూరు చేసి ఆర్థికంగా బలపడేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం, మహాలక్ష్మి పథకం లో ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు అందుతున్నాయా, ఎలా అమలవుతున్నాయంటూ ప్రజలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

## స్వతంత్ర కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

**డా. సాయి కృష్ణ ప్రియ**

**డివిజన్ 52లో డా. సాయి కృష్ణ ప్రియకు (ఐఎమ్ఎ) సంపూర్ణ మద్దతు**

**అభ్యర్థికి గెలుపు కోసం ప్రచారం చేయనున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్**




కరీంనగర్ జిల్లా ప్రతినిధి 06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ 52 కార్పొరేటర్ అభ్యర్థి డా. సాయి కృష్ణ ప్రియకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు వెల్లడించింది. ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుందిడాక్టర్‌గా సేవా దృక్పథం, నైతిక విలువలు, ప్రజారోగ్యంపై స్పష్టమైన విజన్ కలిగిన నాయకత్వానికి మద్దతుగా నిలవడం తమ బాధ్యతగా ఐఎంఏ నాయకత్వం పేర్కొంది. రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల సమస్యలపై గట్టిగా నిలబడుతున్న డా. సాయి కృష్ణ ప్రియపై వైద్య వర్గం సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేసిందిఈ సందర్భంగా డివిజన్ 52లో ఇంటఇంటికి ఓటర్లను కలిసే ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని ఐఎంఏ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వయంగా ప్రజలను కలుసుకుని, శుభ్రమైన పాలన, ప్రజారోగ్యం, భద్రత, పట్టణ అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. "ఇది ఒక అభ్యర్థికి మద్దతు మాత్రమే కాదు ప్రజాసేవా రాజకీయాలకు మద్దతు," అని ఐఎంఏ నాయకులు స్పష్టం చేశారు. "డాక్టర్ పాలనలోకి వస్తే పాలనలో నిజాయితీ, శాస్త్రీయ ఆలోచన, మానవీయత తప్పనిసరిగా ప్రతిబింబిస్తాయి" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎం, అధ్యక్షురాలు డా. ఆకుల శిలజ, కార్యదర్శి డా. మహేష్, ట్రెజరర్ డా. నీలిమ శివకుమార్, తానా, రాష్ట్ర అధ్యక్షులు డా. అరుణ్ కుమార్,మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా. బి.ఎన్. రావు,కరీంనగర్ అధ్యక్షులు డా. నరేష్ ఎన్నమల్ల,డా. శ్రీలత రెడ్డి, డా. ఎడవల్లి శిలజ రెడ్డి, డా. సర్దారున్నిసా, డా. వెంకటేశ్వరులు,అలాగే డా. రమేష్, డా. మోహన్ రెడ్డి, డా. బంగారి స్వామి తదితర ప్రముఖ వైద్యులు పాల్గొని డా. సాయి కృష్ణ ప్రియకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## హైదరాబాద్ కు దీటుగా మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేయాలని కష్టపడ్డా

**మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్**




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర పాలమూరు జిల్లా కేంద్రాన్ని హైదరాబాద్కు దీటుగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో టిఆర్ఎస్ హయాంలో కష్టపడి పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి పనులు చేశారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నేను చేపట్టిన పనులు పూర్తికాక ఎక్కడివక్కడే నిలిచిపోవడంతో చూసి బాధేసిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారంమహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టీడీ గుట్ట, చిన్నదర్పల్లి, కిద్వాయ్ పెట్, మొనప్పగుట్ట డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వం లో నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించని స్లాటర్‌హౌస్ ను పరిశీలించారు. ట్యాంకుబండ్ ను హైదరాబాద్ కంటే మంచిగా అభివృద్ధి చేయాలనీ అనుకున్నాం,దానిని ఆపేయడంతో అక్కడ పరిస్థితి చూసి భావోద్వేగానికి గురి అయ్యాను, బస్టాండ్ కి దగ్గరగా పేద ప్రజలకు అందుబాటులో హాస్పిటల్ ఓపెన్ చేయమంటే ఉరికి దూరంగా కట్టాలని అంటావు..ప్రజలు సవాలని అనుకుంటున్నావా.?. ఎందుకు అంత అహంకారం హజ్ హౌస్, మార్కెట్ ట్యాంక్ బండ్..కల్యాణమండపం మైనారిటీ గురుకులాలను పూర్తి చేయమంటే అహంకారంతో మాట్లాడుతున్నావు. ప్రతిపక్ష నాయకులూ అడిగితే పొరపాట్లు ఉంటె సరి చేస్తామని చెప్పడం పోయి వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ లో ఉండి బీజేపీ లోకి పోయి ఏమ్మెల్యే అయినాడు ఆ సమయంలో ఏం చేసినవో చెప్పు.. దానితరువాత అజ్ఞాతంలోకి వెళ్లి కాంగ్రెస్ లోకి వచ్చి ఏమ్మెల్యే గా గెలిచినావు. మల్ల ఇప్పుడు బీజేపీలోకి వెళ్ళడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంట్రాక్టర్లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాట్లాడుతున్నావు..మరి 20 శాతం పెర్సెంట్ డబ్బులు బిల్లులు ఇవ్వడానికి అడుగుతున్నారు..ఇవ్వకుంటే బిల్లులు ఇవ్వడం లేదు. చేతనైతే బిల్లులు ఇప్పి.కల్లు పైసలు ముట్టలేదని..బీజేపీ కి పోను అని ఎల్లమ్మ దేవాలయం వద్దకు వచ్చి చెప్పమను.. గౌడ్ల కష్టంతో నీ బండ్లు నడుస్తున్నాయి. నీ క్యాంపు ఆఫీస్ నడుస్తుంది. లెక్కల తో సహా బయట పెడతా. బీజేపీ..కాంగ్రెస్ లోపైకారి ఒప్పందంతో అభ్యర్థులను నిలబెట్టారు.. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు టికెట్స్ ఇవ్వలేదు..టికెట్లు అమ్ముకున్నారు. ఎన్నికల్లో ఒంటరిగానే మేము వెళు_న్నాము..ఎక్కువ సీట్లు గెలుస్తాం కల్లు..ఇసుక..వైన్ షాప్ దందాలా మీద అధరాలు ఉన్నాయ్..బయట పెడితే బాగుండదు..నాయకులకు కూల్ పాయింట్స్ ఇచ్చి నోరుమూపించారు. పర్సనల్గా మాట్లాడితే మేము మాట్లాడాల్సి వస్తది..తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. అహంకారంతో పెర్సొనల్గా మాట్లాడితే నేను అన్ని బయట పెట్టాల్సి వస్తది,ఇప్పటిదాకా పార్టీ మీదనే మాట్లాడను.తప్పుడు మాటలు మానుకోకపోతే అన్ని చెప్పాల్సి వస్తది. పార్టీ కోసం పని చేసిన వారిని కలుపుకొని వెళ్తున్నాం,టికెట్ రాని వారికీ భవిష్యత్తు లో మంచి అవకాశాలు కల్పిస్తాం, మహబూబ్ నగర్ లో అభివృద్ధి కొనసాగాలి అంటే బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రభుత్వంతో కోట్లాది నిధులు తెచ్చి నిలిచినా పనులతో పాటు కొత్త అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తాం ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు

### - ఎస్సై వెంకటేశ్వర్లు




నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్ పోలీసులు నరసింహ, రవి లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ రోజు నారాయణపేట పాత బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకుల వద్ద నారాయణపేట పోలీసులు నరసింహ అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ౹ా× గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




గద్వాల ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్,అయిజ,వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ విధుల కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించడంతో పాటు అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వ్‌గా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ,ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిప్యూటీ సీఈఓ నాగేంద్రం,ఎన్నికల సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవ్వాడ కారు గుర్తుకు ఓటెయ్యి, నీ ఆశీర్వాదంతో ఊరును అభివృద్ధి జేస్తా

### పెద్దల దీవెనలే గెలుపునకు బలమన్న బీఆర్ఎస్ అభ్యర్థి జాహెద్

### 11వ వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం



చేవెళ్ల,ఫిబ్రవరి 06 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎండీ జాహెద్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా వార్డులోని ఓ వృద్ధురాలును కలిసిన ఆయన "అవ్వాడ కారు గుర్తుకే ఓటెయ్యి, నీ ఆశీర్వాదంతో మంచిగ మన ఊరు (వార్డు) ను అభివృద్ధి జేస్తా" అంటూ వినమ్రంగా ఓటును అభ్యర్థించారు. పెద్దల ఆశీస్సులే తన విజయానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రజాసేవే పరమావధిగా, అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని జాహెద్ అన్నారు. కౌన్సిలర్ గా గెలుపొందిన వెంటనే 11వ వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చుడం, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, ప్రతి ఇంటి అవసరాన్ని తన బాధ్యతగా తీసుకుని పరిష్కరిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రచారంలో ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ లు ఎన్ను జంగా రెడ్డి, ఎన్ను మాణిక్య రెడ్డి, బేగరి దశరథ్, బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్, జి.సత్యనారాయణ గౌడ్, మహ్మద్ దాతర్, మహ్మద్ యాసిన్, మహ్మద్ షాహెద్, తాహేర్, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 100 పోలింగ్ లక్ష్యం

### -- జిల్లా కలెక్టర్ రాజార్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో 'స్వీప్' ఎన్నికల అవగాహన ప్రచార వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ ప్రచార వాహనాలు వార్డుల వారీగా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 100 శాతం పోలింగ్ సాధించడమే లక్ష్యంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, స్వీప్ నోడల్ అధికారులు మనోహర్, రాజలింగం, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో వర్ణ, తహసీల్దార్ శ్రీనివాస్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్

**ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి**

**- ప్రధాన కార్యదర్శిగా గుడి కందుల రాజశేఖర్**

**- ట్రెజరరీగా గాడుదుల దిలీప్ కుమార్.**

**- గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు..**



పినపాక, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 65/ 22 నూతన కమిటీని 16 మంది సభ్యులతో శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి, ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్ , కోశాధికారిగా గాడుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సంస్కృతిక క్రీడా విభాగం బోడ లక్ష్మణరావు, సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్ మరియు నాగేష్ కొంపెల్లి, సభ్యులుగా , గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు,తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అందం యాకన్న ల తో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా న్యాయ సలహాదారులుగా గౌరవ ప్రముఖ న్యాయవాది కర్నే రవి, బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు, పాల్గొన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయులందరికీ న్యాయం చేకూరి విధంగా కృషిచేస్తానని , పినపాక పాత్రికేయులందరికీ, గౌరవ శాసనసభ్యులు పాయం యంవెంకటేశ్వర్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యను అధికారులకు చేర వేయడంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ముందుంటుందని తెలిపారు.

## మండలంలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

**మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ప్రారంభం**

**బేల పోలీస్ స్టేషన్ పరిశీలన**

**రిబ్బన్ కట్ చేసి నూతన గదిని ప్రారంభించిన మహిళా కానిస్టేబుళ్లు ఏ లలిత, ఏ లక్ష్మీప్రియ**

**ప్రజా సమస్యలను విపిఓ ద్వారా పరిష్కరించేలా చేయాలి.**

**సరిహద్దు ప్రాంతంతో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి**

**రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని సూచన**

**-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా లో మహిళల భద్రత, రక్షణ చర్యలు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బేల పోలీస్ స్టేషన్ నందు మహిళా పోలీసు సిబ్బంది నిత్యవసర పనుల నిమిత్తం ప్రత్యేకంగా నూతన గదిని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా, వేద మంత్రోచరణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్ లో ఏ లలిత మరియు ఏ లక్ష్మీప్రియ లతో రిబ్బన్ కట్ చేయించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గదిని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. మహిళల రక్షణకై షీ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామస్థాయిలో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకై షీ టీం ఆధ్వర్యంలో పోలీసు అక్క కార్యక్రమం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. మండల పరిధిలో గంజాయి, గుడుంబా వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయాలని తెలిపారు. గ్రామాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐ జి శ్రావణ్, బేల ఎస్ఐ ఎల్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ ఎన్నికల విజయవంతానికి సమన్వయం కీలకం

### -- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజార్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ సాధారణ ఎన్నికలు2026 నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కోసం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, హాజరై మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయిలో ప్రెసిడెంట్ ఆఫీసర్స్ లు, ఏ.పి. ఓ ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశానికి ప్రిసైడింగ్ అధికారి పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, మాక్ పోలింగ్ నిర్వహణ, పోలింగ్ అనంతరం పత్రాల భద్రతలో ఏమాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పోలింగ్ రోజున ముందుగానే కేంద్రాలకు చేరుకుని సన్నద్ధంగా ఉండాలని, చిన్న పొరపాటు కూడా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు లేదా సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. శిక్షణలో భాగంగా అధికారుల అవగాహనను పరీక్షించేందుకు 50 ప్రశ్నలతో ప్రశ్నపత్రం నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన అధికారులకు, కలెక్టర్ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల విధులను పీఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద



వరంగల్ /వర్ధన్నపేట. ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర);- వరంగల్ జిల్లా కేంద్రంలోని వర్ధన్నపేటలోని రైతు వేదికలోమున్సిపల్ ఎన్నికల పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పీఓ, ఏపీఓలకు వివరించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంక్ ప్యాడ్ వంటివి అనుమతించవద్దని అన్నారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్‌వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రిని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత, సరైన నిల్వ, రవాణా ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, తహసీల్దార్ విజయ్, మునిసిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :డ్రగ్స్ మహమ్మారికి జీవితాన్ని తాకట్టు పెట్టొద్దు అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. నల్సా - డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ - డ్రగ్ ఫ్రీ ఇండియా)- పథకం, 2025 లో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏదుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మాదాకద్రవ్యాలను అమ్మిన, విక్రయించిన మరియు వినియోగించిన చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలు అవుతాయని తెలిపారు. మాదకద్రవ్యాలపై ఉన్న అపోహలను నమ్మి వాటిని తీసుకొని అనారోగ్యాల బారిన పడవద్దని తెలిపారు. అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలన చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం మరియు ఫోక్సో యాక్ట్ గురించి వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను పొందడానికి కావలసిన సూచనలను సలహాలను తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర సెక్రటరీగా షకీలా బేగం



పోరుమామిళ్ల, ఫిబ్రవరి.6 (విజన్ ఆంధ్ర) పోరుమామిళ్ల పట్టణానికి చెందిన షకీలా బేగం ను బిజెపి పార్టీ అధిష్టానం నిర్ణయించి రాష్ట్ర మైనా సెక్రటరీగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె బిజెపి పార్టీ ముస్లిం మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నాద ని కావున పార్టీలో నాకు ఇంత మంచి అవకాశం కల్పించుటకు సహాయపడిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు పి వి యస్ మాధవ్, జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ బాషా లకు నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు

## క్రీడా రంగాల్లో రాణించడం ద్వారా అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు శుక్రవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలను ఉదయం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలోని 18 వసతి గృహాల నుంచి సుమారు 230 మంది విద్యార్థులు పాల్గొని ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, రన్నింగ్ తదితర విభాగాల్లో పోటీపడ్డారని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విజేతలను అభినందిస్తూ, ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు నారాయణ రెడ్డి, నర్సింగ్, వసతి గృహ అధికారులు, సిబ్బంది, క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన రితీష్ రెడ్డి



పోరుమామిళ్ల, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లె పంచాయతీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి మీ హక్కు ప్రోగ్రాం లో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకా లను బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రీతీష్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల మండల తహసిల్దార్ తో కలిసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు వారి యొక్క భూములను రీ సర్వే చేసి ఏలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పాస్బుక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల టిడిపి ఉపాధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు

# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

## ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత

చెన్నై,ఫిబ్రవరి6 మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - పి ఓ, ఎ పి ఓ ల కు దిశా నిర్దేశించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర జిల్లాలో ఫిబ్రవర్ 11 న నిర్వహించబోయే మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఎస్‌వీఎస్ ఆడిటోరియంలో నిర్వహించిన పి ఓలు, ఎ పి ఓ లరెండో విడత శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పి ఓలు, ఎ పి ఓలు ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని, వారికి ఎన్నికల నిర్వహణపై మంచి అనుభవం ఉన్నదని, అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పి ఓలకు ఇచ్చిన ఎన్నికల నియమావళి హ్యాండ్‌బుక్‌ను భగవద్గీతలా భావించి ప్రతి అంశాన్ని శ్రద్ధగా చదివి ఎన్నికల నిర్వహణ పై మరింత అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు పి ఓలు, ఎ పి ఓలు, ఓ పి ఓలను నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ పార్టీ బృందంలో ఒకరు లేదా ఇద్దరు మహిళా సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎన్నికల ముందురోజు పి ఓలు, ఎ పి ఓలు, పోలింగ్ సిబ్బంది తమ తమ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉదయం 9 గంటలకే చేరుకోవాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో, భూత్పూర్ మున్సిపాలిటీ



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని దేవరకద్ర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సమయానికి చేరుకుని స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ పోలింగ్ సామగ్రిని స్వీకరించాలని సూచించారు. సామగ్రి స్వీకరణ సమయంలో చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని వస్తువులు ఉన్నాయా లేదా సరి చూసుకోవాలని , బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ సరిగా ఉందా, సీరియల్ నెంబర్లు ఓటర్ లిస్ట్ మార్క్డ్ కాపీతో సరిపోతున్నాయా, ఫారం-7 ప్రకారం పోటీ అభ్యర్థుల పేర్లు, బ్యాలెట్ పేపరుతో పోల్చి సరిగా ఉన్నాయా పరిశీలించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ సరిగా పని చేస్తుందా లేదా నిర్ధారించుకోవాలని అన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరించిన అనంతరం భోజనాలు చేసి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్కార్ట్ వాహనాల్లోనే సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ముందురోజే అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు మార్కింగ్ చేసి ఆ పరిసరాల్లో ఎలాంటి ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలని పి ఓలకు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ విధానాన్ని సూచించే స్టిక్కర్లు, పోస్టర్లు గోడలపై అంటించాలని, మోడల్ పోలింగ్ కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చైర్లు, టేబుళ్లు ఏర్పాటు చేసి కేంద్రాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతి ఓటరు తనకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌ను తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్‌లోనే వేస్తున్నాడా లేదా పర్యవేక్షించాలని, అందుకు బ్యాలెట్ బాక్స్‌ను పి ఓకు సమీపంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులను సంప్రదించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐఏఎస్ మాట్లాడుతూ పి ఓలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించి, రూల్ పొజిషన్‌కు అనుగుణంగా ఎన్నికల సమయంలో తమ విధులన నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ సమయంలో పి ఓలకు ఏమైనా సందేహాలు తలెత్తితే వారికి అందజేసిన పి ఓ హ్యాండ్‌బుక్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అందులో అన్ని విషయాలు స్పష్టంగా పొందుపరిచినట్లు తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీ అత్యంత కీలకమైనవని, వాటిని ఎలాంటి తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ ఈ. నవీన్, డి ఇ ఓ ప్రవీణ్ కుమార్, సి ఎం ఓ సుధాకర్, ఎ యం ఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్ బైకాని, శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పోలింగ్ నమోదు లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం పట్టణంలో 'స్వీప్' ర్యాలీ, 'స్వీప్ రథం' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ స్వీప్ అవగాహన ర్యాలీ క్రాంతి నగర్ నుండి హమాలీవాడ సేడ్స్ కార్యాలయం వరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాటలతో, ప్రజలకు కర దీపికలను అందజేసి అవగాహన కల్పిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు - ఒక శక్తివంతమైన ఆయుధండాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు అందించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి, కుల మత భేదం లేకుండా, మహిళలు, పురుషులకు సమానంగా ఓటు హక్కు కల్పించిన ఘనత భారత రాజ్యాంగానిదేనని ఆయన కొనియాడారు. వార్డు, మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి సరైన నాయకుడిని ఎంచుకోవాల్సిన బాధ్యత ఓటర్ల పైనే ఉందన్నారు. ప్రలోభాలకు లొంగవద్దని, ఓటర్లు ఎవరూ డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు లొంగి ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రలోభాలకు గురై ఓటు వేస్తే, భవిష్యత్తులో నాయకులను ప్రశ్నించే హక్కును కోల్పోతామని, స్వచ్ఛందంగా ఓటు వేసినప్పుడే ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధులను అడిగే హక్కు ఉంటుందని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ చిట్టీలను తప్పనిసరిగా తీసుకోవాలనీ, అందకపోతే సంబంధిత బి ఎల్ వో ను సంప్రదించాలని సూచించారు. ఓటు వేయడానికి ఓటర్ స్లిప్పుతో పాటు ప్రభుత్వం సూచించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తీసుకువెళ్లాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లకు సహాయం చేయడానికి 'హెల్ప్ డెస్క్'లు అందుబాటులో ఉంటాయన్నారు. యువత, పట్టణ ప్రాంత ఓటర్లు ఓటింగ్ శాతాన్ని పెంచేలా ఉత్సాహంగా పాల్గొనాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. అనంతరం కార్యక్రమాని హాజరైన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు వినియోగం పై కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, సేడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సురేందర్, సంస్థ ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, యువత, శిక్షణార్థులు, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బీఆర్ఎస్ అభివృద్ధి నిరోధక పార్టీలు

## ప్రెస్ మీట్ లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ విమర్శలు

## మతం పేరుతో బీజేపీ విద్వేషాలు

## అబద్దాలతో బీఆర్ఎస్ ఆటంకాలు

## మున్సిపల్ లో కాంగ్రెస్ కే ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి నిరోధక పార్టీలని ఏఐసీసీ కార్యదర్శి మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు సచిన్ సావంత్ అన్నారు. శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని హోటల్ పంచవటి లో మీడియాతో మాట్లాడారు. అనవసర అబద్దపు ఆరోపణలతో రెండు పార్టీలు రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న.... బీజేపీ రాముడు వేరని దేశంలోని హిందువుల రాముడు వేరని అన్నారు. రాముడు అందరిని ఒకేలా ఆదరించి ప్రేమతో రామరాజ్య పాలన కొనసాగిస్తే బీజేపీ విద్వేషపూరిత రాజకీయాలతో దేశాన్ని భ్రష్టు పట్టిస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇవ్వలేదన్నారు. ఆ పార్టీ అంబాసిడర్ కారు ఎప్పుడో మూలకు పడిందని కనీసం రిపేర్ అయ్యేందుకు స్పేర్ పార్ట్స్ కూడా దొరకని పరిస్థితి ఉందని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని



ఆదలాబాద్ పురపాలక ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేసారు. అటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ అబ్యర్థులనే గెలిపించాలని కంది శ్రీనివాస రెడ్డి కోరారు. ఆదిలాబాద్ బల్దియా పై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ఓటర్లు తమను ఆశీర్వదించాలని కోరారు. ఇక అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ లో సీట్లు కేటాయించినట్టు ముఖ్యంగా సర్వేల ఆధారంగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చినట్టు డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ తెలిపారు. చేతిగుర్తు కే ఓటు వేసి తమ పార్టీ అభ్యర్దులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు,కాంగ్రెస్ నాయకులు సాజిద్ ఖాన్ , గంద్రత్ సుజాత, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, మునిగెల నర్సింగ్, శ్రీలేఖ, సుకేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయండి

## అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

## అధికారులు, ఆలయ చైర్మన్ల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాల కల్పన



కడప,ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు. జిల్లాలోని 16 ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర బాలాజీ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరి దేవి మఠం, ప్రొద్దుటూరు మండలంలోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం,గోపవరం మండలంలోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడు పల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయంల్లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం,మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లె లోని భైరవేశ్వరస్వామి ఆలయం,పులివెందుల మండలం మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం,వల్లూరు మండలం పుష్పగిరి లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం,వీఎన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం,ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట మండలంలోని హత్యరాల కామాక్షి త్రిహితేశ్వర స్వామి దేవాలయం.. మొదలయిన 16 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రం లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు,108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్ల ను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ. మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు సంబందించి జిల్లా కలెక్టర్. ఎస్పీ, సంబందిత అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు,సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో 5, 6, 7, 8 వార్డులలో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున

## ఎమ్మెల్యే పాయల్ శంకర్ విస్తృత ప్రచారం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో శుక్ర వారం వార్డులు 5, 6, 7, 8 లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..... ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు: ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను టోపుడు బండ్ల తొలగింపుతో శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఐఎన్సి, ఏఐఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీలు కలిసి ఎంఐఎం పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తున్నాయని... నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వధశాల ను పట్టణానికి 15 కి.మీ. దూరానికి తరలించామని, ఇప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ పట్టణంలోకి తీసుకురావాలని చూస్తున్నాయని విమర్శించారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జ్, ఓవర్ బ్రిడ్జ్ , పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయించానని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. వితంతు మహిళలకు , వృద్ధులకు తది తర సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని,



వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌కు బీజేపీ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సిలర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోనే ఆదిలాబాద్ పట్టణం అన్ని వార్డుల అభివృద్ధి చెందుతుందని, సిసి రోడ్లు, డ్రైనేజీలు.. శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని... ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# జీడిమెట్ల మీనాక్షి ఎస్టేట్‌లో అగ్ని ప్రమాదం

## స్క్రాప్ గోదాంలో మంటలు సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల గ్రామ పరిధిలోని మీనాక్షి ఎస్టేట్‌లో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఉదయం సుమారు 8.00 గంటల సమయంలో స్క్రాప్ వ్యాపారం నిర్వహిస్తున్న గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో గోదాంలో నిల్వ ఉంచిన స్క్రాప్ సామగ్రి పూర్తిగా దగ్ధమై సుమారు రూ.3 లక్షల విలువైన ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితుడు వై. వెంకట రమణ (45), తండ్రి రామారావు, వృత్తి స్క్రాప్ వ్యాపారం, నివాసం సుభాష్ నగర్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోదాంలో ఉన్న ఇనుము, ప్లాస్టిక్ తదితర స్క్రాప్ సామగ్రి మంటల్లో కాలిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి ఫిర్యాదు మేరకు సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా మంటలను అదుపులోకి తెచ్చారు. సమయానికి స్పందించడంతో పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా నిలువరించగలిగారని అధికారులు తెలిపారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదని, షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల కోణంలో విచారణ కొనసాగుతున్నట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు

# ఎన్నికలు జరిగే మున్సిపల్ పరిధిలో ఎన్నికల రోజు కౌంటింగ్ రోజు ప్రభుత్వ సెలవు

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 6÷రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల ప్రాంతాల్లో ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల పోలింగ్ రోజు ఈ నెల 11 వ తేదీ నాడు సెలవులను ప్రకటించినట్లు సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగనున్న జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మరియు గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు పబ్లిక్ హాలిడే ను అమలు చేయడం జరుగుతుందని మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న అన్ని భవనాలు,సంస్థలకు 10వ తేదీన కూడా సెలవును ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, భవనాలకు ఓట్ల లెక్కింపుకు ముందురోజు గురువారం ఈనెల 12తేదీ రోజున మరియు ఓట్ల లెక్కింపు 13తేదీ శుక్రవారం రోజున మొత్తం 2 రోజులు లోకల్ హాలిడే వర్తింపజేయబడుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీలలో ఓటు హక్కును కలిగి ఉండి జిల్లాలోని ఇతర ప్రాంతాలలో గల ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వారు కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. నెగోషియబుల్ ఇన్స్టుమెంట్స్ యాక్ట్ 1981 ప్రకారం ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 4 మున్సిపాలిటీల పరిధిలో గల బ్యాంకులకు కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమతమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సదల్ పూర్ భైరవదేవ్ ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**ఘనంగా ఆహ్వానించి, ఆలయ దర్శన గావించిన ఆలయ కమిటీ సభ్యులు**

**జిల్లాలో అత్యంత పురాతనమైన ఆలయాలలో ఒకటైన సదల్ పూర్ శివాలయం భైరవ దేవాలయం**



బేల , ఫిబ్రవరి 06 , (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సదల్ పూర్ నందు గల శాతవాహనుల కాలంనాటి శివాలయం మరియు భైరవదేవుని ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. మొదటగా డప్పు వాయిద్యాలు నడుమ జిల్లా ఎస్పీని ఘనంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు దర్శనాన్ని గావించారు. ఆలయంలో శివలింగానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పక్కనే ఉన్న భైరవదేవని దర్శించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ జి శ్రావణ్,బేల ఎస్ఐ ఎల్ ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు ఆడే శంకర్, కోరంగి వంశస్థులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు

## -- టాప్రా నాయకులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేపట్టినట్లు కాప్రా జిల్లా అధ్యక్షులు కే రామదాసు కార్యదర్శి కృష్ణయ్య తెలిపారు. ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు టాప్రా మద్దతు ఇస్తామని అన్నారు శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కమిటీ సమావేశాన్ని డైట్ కళాశాలలో టాప్రా జిల్లా అధ్యక్షులు కే.రామదాసు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ఎన్ కిష్టయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సమావేశంలో పేన్షనర్స్ సమస్యలపై మాట్లాడుతూ గత కొంతకాలంగా మన టాప్రా సంఘం పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న డి ఏ లు గాని మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు జిపిఎఫ్ పి ఆర్ సి తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు హైదరాబాదు లో ఇందిరాపార్క్ దగ్గర పెన్షనర్ల జేఏసీ పక్షాన కూడా వేలాది మందితో ధర్నాలు నిరసనలు మౌన దీక్షలు అనేక రూపాలుగా ఉద్యమాలు చేపట్టి నా ఈ ప్రభుత్వానికి చలనం రా లేదు.ప్రత్యేకించి 2024 మార్చి తర్వాత రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి పెన్షన్ బెనిఫిట్స్ రాకపోవడం చాలా బాధాకరం. వీటిపై ఆశ పెట్టుకున్న రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 40 మందికి పైగా ఆత్మహత్యలు అనారోగ్య కారణాలతో చనిపోవడం జరిగింది. ప్రభుత్వం నెలకు 700 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటిస్తున్నారు. మాకు వస్తాయేమోనని ఎదురు చూస్తున్న రిటైర్డ్ అయిన పెన్షనర్స్ కు అందనట్లుగా తెలుస్తుంది.ఇవి ఎవరికి ఇస్తున్నారో స్పష్టత కావాలి. ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కలిసి వచ్చే సంఘాలతో కూడా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు కూడా చేపట్టాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన పెన్షనర్లను విభజించే "వ్యాలిడేషన్ యాక్ట్ 2005" వెనక్కి తీసుకోవాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా మా టాప్రా కూడా పాల్గొంటుంది. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు జ.కృష్ణయ్య, సబ్ కమిటీ సభ్యులు జి.రాములు, పి మృత్యుంజయ రాజు, బి కిష్టారెడ్డి, బి నరసింహ, మహమ్మద్ గౌస్, పి నగేష్, ఐ వీరమ్మ ,ఎం శ్రీనివాసులు, జగదీశ్వరాచారి, కే రవిపాల్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ బీఆర్ఎస్ దే

**పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి**



పాలేరు ఆర్సీ,06 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర),
ఏదులాపురం మున్సిపాలి టీ టిఆర్ఎస్ కైవసం చేసుకొనుందని పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ 8, 10, 11, 12 వార్డుల్లో నిర్వహించిన రోడ్డు షోలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ గతంలో కూడా పలు గ్రామ పంచాయితీలను కార్పొరేషన్లో కలిపితే, మళ్లీ నేను పోరాడి కేసీఆర్ సారథ్యంలో విడదీయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గెలిచేది మనమే, అధికారం మనదే అని అన్నారు. మీరందరూ కోరుకుంటే, మళ్లీ మనం అధికారంలోకి వచ్చాక.. మున్సిపాలిటీలో కలిసిన గ్రామాలను మళ్ళీ పంచాయితీలుగా మార్చే బాధ్యత నాదే అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ8, 10,11,12వ వార్డులో సీపీఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బెందు జ్యోతి, పెరుమళ్ళపల్లి మరియమ్మ, పేరం రమాదేవి, మొర్రిమేకల సత్యనారాయణ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు & ఎమ్మెల్సీ తాత మధుసూదన్,సీపీఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు రూపురేఖలు మారుస్తా...

## పొంగులేటి సుధాకర్ రెడ్డి





కల్లూరు ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర) అవినీతి రహిత సమాజం కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అటువంటి పార్టీకి ప్రజలు మద్దతిస్తే ప్రజలు క్షేమంగా, సుభిక్షంగా ఉంటారని బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 11 సంవత్సరాల పరిపాలనలో ఎన్నో సహోపేత నిర్ణయాలతో వికసిత్ భారత్ దిశగా పనిచేస్తూ,భారతదేశాన్ని ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టు రాజ్యాంగ, కుటుంబ పాలనగా మాత్రమే నిలిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఉండి ,35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పని పనిచేసినప్పటికీ టికెట్ ఆశిస్తే కోట్లాది రూపాయలు డబ్బులు అడిగారు అని గుర్తు చేశారు. ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో విమడలేక బిజెపిలో నరేంద్ర మోడీ స్వయంగా పిలిచిన నేపథ్యంలో చేరాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రజలకు అందిస్తూ, ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తుందని ఉన్నారు. ప్రపంచ దేశాలే గర్వించే గ్లోబల్ నాయకుడిగా మోదీ అరుదైన గౌరవం పొందారని, అటువంటి నాయకుని నాయకత్వంలో తొలిసారిగా మున్సిపాలిటీగా అవతరించి ఎన్నికలు జరుపుకుంటున్న తరుణంలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నిధులు సరాసరి కల్లూరుకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. కల్లూరును వికసిత్ కల్లూరుగామార్చటమే నా సంకల్పం అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోరి తెచ్చుకున్న ప్రజలకు పదేండ్లలో బిఆర్ఎస్ విపరీతమైన అప్పులు చేసి అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ వాళ్ళని నమ్ముకుంటే ప్రజలకు ప్రయోజనకరంగా ఉండదని అవి పక్కా కమర్షియల్ పార్టీలని అన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపించి కల్లూరు రూపురేఖలు మారడానికి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.

# పాలమూరు కార్పొరేషన్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 విజన్ ఆంధ్ర పాలమూరు అభివృద్ధి జరగాలన్న, మున్సిపల్ కార్పొరేషన్ రూపురేఖలు మారాలంటే అది బిజెపితోనే సాధ్యమని 20వ వార్డు మున్సిపల్ కార్పొరేషన్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను బిజెపికి ఓటు వేసి కార్పోరేటర్ గా గెలిపించాలని అభ్యర్థించారు. 20వ డివిజన్ ప్రజలు కిరణ్ కుమార్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. ఆయన పర్యటించిన ప్రతిచోటా స్థానికులు సానుకూలంగా స్పందిస్తున్నారు.ప్రభుత్వాలపై వ్యతిరేకత, గతంలో పాలించిన బిఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీల పాలన పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల వల్ల డివిజన్ వాసులకు జరిగిన మేలు కంటే ఎదుర్కొన్న ఇబ్బందులే ఎక్కువని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు పాలన కోసం బిజెపి వైపు మొగ్గ చూపుతున్నారని అన్నారు. ప్రజలు ఈసారి బిజెపికి ఓటు వేసి గెలిపించుకుంటామని, కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం ఉందని బహిరంగంగానే మద్దతు తెలుపుతున్నారు.

# దూలపల్లికొంపల్లి పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

**11 కేవీ ఫీడర్ల నిర్వహణ పనుల నేపథ్యంలో పలు కాలనీల్లో అరగంట పాటు పవర్ కట్..**

కొంపల్లి, ఫిబ్రవరి 6 (విజన్ ఆంధ్ర):దూలపల్లి, కొంపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని 11 కేవీ ఫీడర్లపై నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం (07-02-2026) పలు ప్రాంతాల్లో తాత్కాలిక విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ దూలపల్లి ఫీడర్ పై ఉదయం 11.00 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో సాయిబాబా కాలనీ, గాంధీ విగ్రహం ప్రాంతం, అయ్యంగారి బేకరీ, కృష్ణ నగర్ కాలనీ, కుమ్మరి బస్తీ, సంజనా బ్లాక్స్, తిమ్ము బ్లాక్స్, ఎస్సీ కాలనీ, మహాలక్ష్మి వెంచర్, అశోక ఆల్మెన్షన్ (ఫేజ1, ఫేజ్2), మెడిని హోమ్స్ ప్రాంతాలు ప్రభావితమవుతాయి.అదేవిధంగా దులపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ స్టీల్ సిటీ ఫీడర్పై కూడా ఉదయం 11.00 నుంచి 11.30 గంటల వరకు పవర్ కట్ అమలు చేయనున్నారు. ఈ సమయంలో చైనా టౌన్, అశోక ఆల్మెన్షన్, ఆశా పాలిమర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అలాగే కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో కూడా పలు ఫీడర్లపై నిర్వహణ పనులు చేపట్టనున్నారు.11 కేవీ వి.జి. హోమ్స్ ఫీడర్పై ఉదయం 10.00 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనుండగా, వి.జి. హోమ్స్ అపార్ట్మెంట్స్ ప్రాంతం ప్రభావితమవుతుంది. అదేవిధంగా 11 కేవీ నూజివీడు ఫీడర్పై ఉదయం 10.30 నుంచి 11.00 గంటల వరకు పవర్ కట్ ఉండనుండగా, జయభేరి బ్యాంక్ కాలనీ, జయభేరి శివాలయం రోడ్, శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.తదుపరి గా 11 కేవీ గార్డెన్ సొసైటీ ఫీడర్పై ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో జయభేరి కాలనీ, గార్డెన్ సొసైటీ అపార్ట్మెంట్స్, హైవిజన్ అపార్ట్మెంట్స్, ఉమామహేశ్వర కాలనీ ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అదే సమయంలో 11 కేవీ జయభేరి ఫీడర్పై కూడా ఉదయం 11.30 నుంచి 12.00 గంటల వరకు పవర్ కట్ అమలు చేయనుండగా, జయభేరి బ్యాంక్ కాలనీ, జయభేరి శివాలయం రోడ్, శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. కావున నిర్వహణ పనులు పూర్తయ్యాక విద్యుత్ సరఫరాను తిరిగి పునరుద్ధరిస్తామని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొంపల్లి ఆపరేషన్ విభాగం ఏఈ శ్రీనివాసులు తెలిపారు.

# నేడు కొత్తగూడెంలో ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 6 ( విజన్ ఆంధ్రా) పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటన రాత్రి 8 గంటల వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు 52వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. అనంతరం 60వ, 54వ, 53వ, 29వ, 30వ డివిజన్లలో మధ్యాహ్నం వరకు పర్యటన కొనసాగనుంది. తదుపరి 55వ, 59వ, 56వ డివిజన్లలో ప్రచారం చేపట్టనున్నారు. సాయంత్రం 57వ, 58వ, 49వ, 10వ, 11వ, 12వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం రాత్రి 7 గంటలకు 13వ డివిజన్‌లో, రాత్రి 8 గంటలకు 51వ డివిజన్‌లో కార్యక్రమాలు పూర్తిచేయనున్నారు. ఆయా వార్డుల ప్రధాన కూడళ్లలో నిర్వహించే రోడ్‌షోల ద్వారా అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఎంపీ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ అభివృద్ధి అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. లి ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో అభ్యర్థులతో పాటు వార్డు ఇన్ చార్జ్ లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదలైంది.

# కూటమి గెలుపు ప్రభంజనాన్ని అధికార పార్టీకి చూపాలి

**బిభారీగా తరలివచ్చిన ప్రజలు**

**బిమాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



మందమర్రి,ఫిబ్రవరి 06(విజన్ ఆంధ్ర)క్యాతనపల్లి మున్సిపాలిటీ కూటమి గెలుపు ప్రభంజనాన్ని అధికార పార్టీకి చూపాలని బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.మున్సిపల్ ఎన్నీ కల ప్రచారంలో భాగంగా శుక్రవారం మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో స్థానిక రాజీవ్ చౌక్ రోడ్ షో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూసింగరేణికి రావాల్సిన 51 వేల కోట్ల రూపాయలు రాకుండా పోతున్నాయని,ఇది ఇలాగే జరుగుతే రానున్న 10 సంవత్సరాలలో సింగరేణి సంస్థ అనేది లేకుండా పోతుందని అన్నారు.క్యాతనపల్లిలోసింగరేణి సిరులతల్లిసింగరేణి కొలిండియాకు ఆదర్శంగా ఉండేదని,కాంగ్రెస్ ప్రభుత్వం లో టెండర్లు కూడా కాంగ్రెస్ కి అనుకూలమైన వారికే ఓ బి కాంట్రాక్టర్ల పని దక్కుతుందని మండిపడ్డారు.ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి సింగరేణి ప్రైవేట్ పురంలో కార్మికులకు అన్యాయమైన కనీసం నోరు విప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘం తోపాటు కలసి సింగరేణి సంస్థ ను కాపాడుకుంటామని హామీలు ఇచ్చి,ఈ రెండేళ్లలో కనీసం సింగరేణికి సి ఎండీ నీ కూడా నియమించలేదని ఎద్దేవా చేశారు.ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో ఎ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, 6 గ్యారెంటీలు , 420 హామీలని పేర్కొన్నారు.రైతు బంధు,జాబ్ క్యాలెండర్ లేదు కానీ స్కాం క్యాలెండర్ వచ్చిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, ఏఐటీయూసీ వాసిరెడ్డి సీతారామయ్య,సిపిఐ రాష్ట్ర నాయకులు కలవేన శంకర్, బిఆర్ఎస్,సిపిఐ నాయకులు,22 వార్డు బిఆర్ఎస్,సిపిఐ అభ్యర్థులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# నేను ముస్లింలకు వ్యతిరేకం కానేకాదు ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకం

# 1కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో రవీందర్ .. విజన్ ఆంధ్ర .6. శుక్రవారం తాను ముస్లింలకు వ్యతిరేకం కానే కాదని, ముస్లింలను వెనుకబాటుకు గురిచేస్తున్న ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకినని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటిలోనూ ముస్లింలు లబ్దిదారులుగా ఉన్నారని చెప్పారు. కావాలని ఎంఐఎం, కాంగ్రెస్ వంటి పార్టీలు రాజకీయ లబ్ది కోసం ముస్లింలను రెచ్చగొడుతూ వెనకబాటుకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని పాతబజార్, కాపువాడ ఏరియాల్లో 55, 37 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు గుగ్గిళ్లపు మంజుల రమేశ్, గూడూరి ఏపీపీ చంద్రలను గెలిపించాలని అభ్యర్థిస్తూ బండి సంజయ్ కుమార్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూడగానే....బండి సంజయ్ తాను చిన్నప్పుడే పాతబజార్, కాపువాడలోనే పుట్టి పెరిగానంటూ తన చిన్ననాటి జాపకాలను నెమరేసుకున్నారు. "నా చిన్నప్పుడు ఈ గల్లీగల్లీలో తిరిగి టైర్ ఆట ఆడేటోడిని. అద్దెకు సైకిల్ తీసుకుని తొక్కేటోడిని. ఇక్కడున్న కోడూరి రవి అన్న నాకు ఆప్తుడు. గుగ్గిళ్ల రమేశ్ సంగతి మీకు తెలిసిందే"అని వ్యాఖ్యానించారు.అక్కడున్న ముస్లింలను ఉద్దేశించి "నేను, బీజేపీ ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కాదు. కానీ ముస్లింలను భయపెట్టి వాళ్ళను కంట్రోల్లో పెట్టుకునే ఎంఐఎంను మాత్రం వ్యతిరేకిస్తా. ముస్లింలలో కూడా చాలా పేద వాళ్ళు ఉన్నారు. మోదీ సర్కార్ వాళ్లకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టింది. సంక్షేమానికి పాటుపడింది. మోదీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలతో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. పేదరికంలో ఉన్న ముస్లింలకు కచ్చితంగా నా వంతు సహకారం అందిస్తాను. ముస్లిం మహిళల బాధలు చూసి ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసినం."అని భరోసా ఇచ్చారు. "కోడూరి రవి నాకు అత్యంత సన్నిహితుడు. అతను ఇక్కడ అందరితో కులమతాలకతీతంగా కలిసి ముస్లింలతో కూడా మంచిగా ఉండేవాడు. అందుకనే నేను.. రవన్న కుమారుడు కేపీపీ చంద్ర టింకును అభ్యర్థిగా నిలబెట్టాను. అదేవిధంగా గతంలో డిప్యూటీ మేయర్ గా పనిచేసిన గుగ్గిళ్లపు మంజుల రమేష్ గారిని కూడా మీరు ఆశీర్వదించాలి.''అని విజప్తి చేశారు. అంతకు ముందు నగరంలోని వినాయక్ నగర్ ఆ తరువాత విద్యానగర్ ట్యాంక్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో పాల్గొన్న 10, 11, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.లి10వ వార్డును నేనే దత్తత తీసుకుంటా...అభివృద్ధి చేసి చూపిస్తాలివినాయక్ నగర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ "మాజీ మేయర్ డి.శంకర్ అన్న నాకు ఆప్తుడు. 2000 సంవత్సరం నుండి నన్ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. డి.శంకర్ లేకుంటే అర్బన్ బ్యాంకు ఉండేదే కాదు... అర్బన్ బ్యాంకులోని పైసలను దోచుకోవాలని చూస్తే అడ్డుకున్న వ్యక్తి డి.శంకర్, పేదలకు రుణాలిచ్చి ఆదుకున్న వ్యక్తి. డి.శంకర్ ను పోటీ చేయాలని నేనే రిక్వెస్ట్ చేసిన. ఇకపై 10వ డివిజన్ ను నేనే దత్తత తీసుకుంటా. శంకరన్న వంటి మంచి వ్యక్తిని కార్పొరేటర్ గా బంపర్ మెజారిటీతో గెలిపిస్తే ఈ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా."అని చెప్పారు."20- 30 ఏళ్ల నుంచి ఒక పెద్ద సమస్యగా ఉన్న కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు ను స్మార్ట్ సిటీ లోనే నిర్మించాం. అసలు ఈ రోడ్డు బాగుపడుతదా అని ఇక్కడ ప్రజల ఎన్నోసార్లు బాధపడ్డారు. అలాంటి రోడ్డును మోదీగారు ఇచ్చిన నిధులతో బాగుపరిచి మీకు మేలు చేశాం. న్యూ శ్రీనగర్ కాలనీకి కొత్త రోడ్డు వేశాం. ఫకీర్ వాడకు కొత్త రోడ్డు వేశాం. మహాలక్ష్మి టెంపుల్ కి కొత్త రోడ్డు వేశాం. గౌతమి నగర్ కు వాటర్ సప్లై ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించాం."అని చెప్పారు. కట్టరాంపూర్- కోతి రాంపూర్ రోడ్డు మధ్యలోకి పోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, కేంద్రం ఇచ్చిన నిధులను డైవర్ట్ చేసి కాంట్రాక్టర్లకు బిల్లు ఇవ్వక పోవడం తో పనులు నిలిచిపోయాయని విమర్శించారు. "బీజేపీకి మేయర్ పీఠం అప్పగించిన వెంటనే డివిజన్లలోని మిగిలిన రోడ్లను .. డ్రైనేజీల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్నారు.విద్యా నగర్ ట్యాంకు వద్ద....శ్రీహరి నగర్ మొదలుకొని విద్యానగర్ వరకు స్మార్ట్ సిటీ నిధులతో కొత్త రోడ్డు వేసిన. సెయింట్ జాన్ స్కూల్ నుంచి యూనివర్సిటీకి వెళ్లే రహదారి ఎంత బాగుందో మీరందరూ చూస్తూనే ఉన్నరు. కేంద్రంలోని మోదీ సర్కారు నిధులతోనే ఇవన్నీ చేసినం.అమృత్ 1లో వచ్చిన 132 కోట్లతో శాతవాహన యూనివర్సిటీలో అతి పెద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఏర్పాటు చేసిన. దానిద్వారానే ఈ డివిజన్ లో తాగు నీటిని అందిస్తున్న.21 వ డివిజన్లో 40చోట్ల కేంద్ర నిధులతోనే అంతర్గత రోడ్లు సిసి రోడ్లు ఏర్పాటు చేసినం. ఇటు ..స్పెన్సర్ రోడ్డును బాగు చేసినం. నగర ప్రజలకు ఫుడ్ కోర్టును శాతవాహన యూనివర్సిటీ రోడ్ లో ఏర్పాటు చేయడానికి స్మార్ట్ సిటీ నిధులు ఖర్చు పెట్టాం. హరి హర నగర్ విద్యానగర్ శ్రీరామ్నగర్ లో కొన్ని రోడ్లు వేసాం మిగతావి త్వరలో వేస్తాం. కురుమ వాడలో స్మశాన వాటికను అభివృద్ధి చేశాం. పోలింగ్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ) నుంచి తాగు నీటి సప్లై కొంచెం ఇబ్బందికరంగా ఉంది. దానిని త్వరలో తొలగిస్తాం బిజెపి మేరవగానే మిగతా పనులను పూర్తి చేస్తాం. ఈ రెండు డివిజన్లో డ్రైనేజీలన్నింటిని పూర్తి చేయిస్తాం.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.